RNI-TGBIL/25/A1275

ప్రజా తెలుగు శక్తి

www.prajatelugushakthi.com

TELUGU DAILY

TV15 A Voice Of Truth.....

సంపుటి (Volume) :01 సంచిక (Issue) :260 ఎడిటర్ : SDతాజ్ బాబా పేజిలు : 08, వెల. 5రూ/ శుక్రవారం-06- అక్టోబర్ - 2026

సోషల్ మీడియాలో శ్రీవారి వైభవం - 54 రోజుల్లో 17 కోట్లకు పైగా వ్యూస్



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వైభవం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. 54 రోజుల్లో 17.54 కోట్ల మంది వీక్షించినట్లు టీటీడీ వెల్లడించింది.

తిరుపతి : "వెంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తికించన వేంకటేశ సమోదేవో నభూతో న భవిష్యతి" కలియుగంలో వేంకటాద్రిని మించిన పుణ్యధామం బ్రహ్మాండంలోనే లేదు. ఆపదలో ఉండి హరీ అని పిలవగానే కష్టాలను తొలగించే శ్రీనివాసుడిని మించిన దైవం ఇలలో లేదు. ఇకపై రాదని ప్రశస్తి. కలియుగాధిపతిగా శేషాచల నివాసిగా ఏడుకొండల వెంకన్నగా పూజలందుకుంటున్నారు. తిరుమల శ్రీవారి వైభవం, ఆధ్యాత్మిక విశేషాలకు సామాజిక మాధ్యమాల్లో విశేష ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వైభవం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. మిగతా..2లో

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



తెలంగాణను అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

హైదరాబాద్, నవంబరు 5 : తెలంగాణను అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) గచ్చిబౌలిలో తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ 2026 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో అంతర్జాతీయ పోటీలు కొనసాగుతున్నాయి. నవంబరు 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మిగతా..2లో

ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న



- ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు
- చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్
- విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- బీజేపీ-కాంగ్రెస్ మధ్య అవగాహన ఉందని ఆరోపణ

హైదరాబాదన్: తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు

7, 8, 9 తేదీల్లో సీఎం కొడంగల్ పర్యటన

- రూ.9,100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రైతు మేలా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో ప్రారంభం
- రైతులు, పారిశ్రామికవేత్తలు, ఎస్‌హెచ్‌జీ మహిళలతో సమావేశాలు



హైదరాబాద్, నవంబర్ 5 : ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈనెల 7, 8, 9 తేదీల్లో కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మెగా రైతు మేలా ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించడంతోపాటు రూ.9,100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. పూర్తయిన భవనాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. 7వ తేదీ ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11 గంటలకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట చేరుకుంటారు. 11.10 గంటలకు అక్కడ మెగా రైతు మేలా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభిస్తారు. 12 గంటల వరకు ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శిస్తారు. ఒంటి గంట వరకు ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు. 2 గంటల వరకు పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. 3 గంటలకు హకీంపేట నుంచి రోడ్డు మార్గంలో కొడంగల్ నివాసానికి బయలుదేరుతారు. రాత్రి కొడంగల్‌లో బస చేస్తారు. 8వ తేదీ ఉదయం 9.15 గంటలకు కొడంగల్ నివాసం నుంచి బయలుదేరి హకీంపేట చేరుకుంటారు. 9.30 నుంచి 10.20 గంటల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమవుతారు. 10.20కు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. తర్వాత లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో మిగతా..2లో

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్



- అయ్యప్ప సొసైటీ అక్రమ కట్టడాలపై సర్వేకు కవిత డిమాండ్
- కాంగ్రెస్ వచ్చాక 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపణ
- సీఎం సోదరులే డబ్బులు దండుకుంటున్నారని వ్యాఖ్య

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నెల రోజుల గడువు ఇస్తున్నామని, లేదంటే తమ పార్టీ కార్యకర్తలే అక్రమ కట్టడాలకు 'రెడ్ మార్క్' వేస్తారని హెచ్చరించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ మిగతా..2లో

ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయండి' రాహుల్‌కు అమిత్ షా కౌంటర్

- రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు.
- చిత్తశుద్ధి ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు.



'లోక్‌తంత్ర బచావో, అరాజకత హఠావో' యాత్రలో అమిత్ షా ప్రసంగించారు. పార్లమెంట్‌ను సజావుగా నడవనివ్వకుండా బయట రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని, ప్రవర్తన కూడా రాజ్యాంగబద్ధంగా ఉండాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు. పార్లమెంట్‌లో చర్చలకు సహకరించకుండా వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం కాంగ్రెస్ సంస్కృతిగా మారిందని విమర్శించారు. మృతుల పేర్లతో పాటు మూడు కోట్ల మంది బంగ్లాదేశ్ చొరబాటుదారులు, రోహింగ్యాల బోగస్ ఓట్లను ఎన్నికల సంఘం తొలగిస్తుంటే రాహుల్ గాంధీకి ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. చొరబాటుదారులే మిగతా..2లో

ఢిల్లి : ఎస్ఐఆర్, ఈవీఎంల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ చర్చకు రావాలంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విసిరిన సవాల్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. రాహుల్‌కు నిజంగానే చర్చించాలనే చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ప్రధానమంత్రికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు. ఎస్ఐఆర్, ఈవీఎంలు, చొరబాటుదారుల అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హరియాణాలోని కర్నాల్‌లో బీజేపీ నిర్వహించిన

దిల్లీ నిరసనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు- నెలరోజుల్లోగా నివేదికను మర్పించాలని



★ దిల్లీ నిరసనలపై దర్యాప్తు చేస్తున్న ఉన్నతస్థాయి కమిటీకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

★ నెలరోజుల్లోగా ప్రాథమిక వాస్తవ నిర్ధరణ నివేదికను సమర్పించాలని కోరింది.

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో జరిగిన నిరసనల సమయంలో పోలీసుల బలప్రయోగంపై విచారణ జరుపుతున్న ఉన్నత స్థాయి కమిటీ (హెచ్‌పీసీ)కి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది


ఇటీవల కొల్హాపుర్ లో జరిగిన గోకుల్ మిల్క్ కోఆపరేటివ్ ఎన్నికల్లో తీర్పును తారుమారు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది.



ఢిల్లి :మహారాష్ట్రలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇటీవల కొల్హాపుర్ లో జరిగిన గోకుల్ డెయిరీ కోఆపరేటివ్ ఎన్నికల్లో ప్రజా తీర్పును తారుమారు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించింది. డైరెక్టర్ల బోర్డులో మెజారిటీని దక్కించుకోవడానికి ఎన్నికల తర్వాత నిబంధనలను మార్చిందని దుయ్యబట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు. "గోకుల్ డెయిరీ ఎన్నికల్లో పాడి రైతులు బీజేపీ కూటమిని ఓడించారు. అందుకే ఎన్నికల తర్వాత బీజేపీ నిబంధనలను మార్చింది. ఇందుకోసం బోర్డులో నలుగురు డైరెక్టర్లను నియమించి 12 మందిని 16 మందిగా మార్చి

మెజారిటీని దొంగలించింది. ఇది ముమ్మాటికి పాల ఉత్పత్తిదారుల ఓట్లను దొంగలించడమే. తీర్పును కల్తీ చేయడమే. అధికారాన్ని కాపాడుకోవడానికి బీజేపీ ఎంతకైనా తెగిస్తోంది. రైతుల ఓట్లను దొంగిలించే వారిని రైతాంగం ఎప్పటికీ మరచిపోదు." మరోవైపు, ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా చేసిన ఎక్స్ పోస్టు రాహుల్ గాంధీ ట్యాగ్ చేశారు. అందులో, ఒక ఎన్నిక ముగిసిన తర్వాత, ఫలితం నచ్చలేదనే కారణంతో ప్రభుత్వం నిబంధనలను ఎలా మారుస్తుందని ఖేడా ప్రశ్నించారు. ప్రతిపాదిత మార్పులపై ఆయన మహారాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాన్ని, సహకార సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడటానికి తాము సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నట్లు ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మిగతా..2లో

సాయన్న పేరులోనే సాయముంబిరా!".. పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి




- వైసీపీకి రాజీనామా చేసి, సొంత పార్టీ ఏర్పాటు చేస్తున్న విజయసాయిరెడ్డి
- నవంబరు 11న పార్టీ పేరు ప్రకటించనున్న వైనం
- సన్నాహక గీతంతో పార్టీ ఏర్పాటు ప్రక్రియ ముమ్మరం

అమరావతి : వైసీపీకి రాజీనామా చేసి సొంత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమైన రాజ్యసభ మాజీ సభ్యుడు


94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి.. పరిషత్ ఎన్నికలకు సీఎం చంద్రబాబు కొత్త టార్గెట్

- పరిషత్ ఎన్నికల్లో కూటమి భారీ విజయానికి కృషి చేయాలన్న సీఎం చంద్రబాబు
- మున్సిపల్ ఫలితాలను మించిన విజయం సాధించాలని పిలుపు
- విభేదాలు పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయాలని నేతలకు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్
- ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు



అమరావతి : రాష్ట్రంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను మించి, పరిషత్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. బుధవారం మూడు పార్టీల ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. స్థానిక స్థాయిలో ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు. మిగతా..2లో

ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్..



★ చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ

★ ప్రాథమిక అంచనాల ప్రకారం 6568% పోలింగ్ నమోదు

★ నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

★ స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి.. పరిషత్ ఎన్నికలకు సీఎం చంద్రబాబు కొత్త టార్గెట్

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు, సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మనం ప్రజలకు అండగా నిలిస్తే వారూ మనకు తోడుంటారని పేర్కొన్నారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా నేడు పరిషత్ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మొత్తం 7,770 ఎంపీటీసీ, 582 జెడ్పీటీసీ స్థానాలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ నేత పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్

ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులే దగ్గరుండి పర్మిషన్లు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు, టీడీఆర్ అక్రమ దందాలు తప్ప సీఎం రేవంత్‌కు మరేమీ కనిపించడం లేదని ఆమె విమర్శించారు. ఈ వ్యవహారంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు జరగవని, అక్కడ ఇళ్లు కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని కవిత సూచించారు. గురుకుల ట్రస్ట్ భూములపై గతంలో తాము ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. ఇదే సొసైటీలో నారాయణ, చైతన్య వంటి విద్యాసంస్థలు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపైనా కవిత స్పందిస్తూ, ఆయన కేవలం రాజకీయాలు మాట్లాడి వెళ్లారని, రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై స్పందించలేదని విమర్శించారు.

ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్..

రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు. పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏవైనా కేంద్రాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే, నవంబర్ 6న అక్కడ రీ-పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది

"అక్టోబర్ 19న జరిగిన గోకుల్ డెయిరీ (కొల్హాపూర్ జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘం) ఎన్నికల్లో మొత్తం 25 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అందులో కాంగ్రెస్ నాయకుడు సతేజ్ పాటిల్ నేతృత్వంలోని ప్యానెల్ 13 స్థానాలను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ దక్కించుకున్నారు. అధికార మహాయుతి (బీజేపీ కూటమి) ప్యానెల్ కేవలం 12 స్థానాలకే పరిమితమైంది. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి రోజులు గడుస్తున్నప్పటికీ, ఎన్నికల సమావేశాలకు అవసరమైన 14 మంది డైరెక్టర్ల కోరం లేకపోవడంతో దాని ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది. మహాయుతి మద్దతు ఉన్న డైరెక్టర్లు గైర్హాజరై ఛైర్మన్ ఎన్నికను అడ్డుకున్న తర్వాత, నవంబర్ 10న తిరిగి ఎన్నికలు నిర్వహించాలని బాంబే హైకోర్టు ఆదేశించింది." 'తీర్పును తారుమారు చేసే అవకాశం ఉంది' ఎన్నికైన బోర్డును సజావుగా పనిచేయనివ్వకుండా, మహారాష్ట్ర క్యాబినెట్ బుధవారం ఒక కొత్త ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని పవన్ ఖేడా ఆరోపించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మినహాయించి రూ. 500 కోట్లకు పైగా వార్షిక టర్నోవర్ ఉన్న సహకార సంస్థల మేనేజింగ్ కమిటీల్లో ఐదుగురు ప్రభుత్వ నామినేటెడ్ సభ్యులను నియమించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఇందులో నలుగురు సభ్యులకు ఓటు వేసే హక్కును కూడా కల్పించిందని పేర్కొన్నారు. దీని ద్వారా ఎన్నికల లెక్కలను మార్చి, పాల ఉత్పత్తిదారుల తీర్పును తారుమారు చేసే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు. ఇదిలా ఉండగా, సామాజిక సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్‌కు బదులుగా ఓటరు గుర్తింపు కార్డును ఉపయోగిస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందించింది. 'ఓట్ల చోరీ' అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు కథ 'హక్కుల చోరీ' అని పేర్కొంది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ, ఇకపై తమ మంత్రిత్వ శాఖ పరిధిలోని సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలను పొందాలంటే, బయోమెట్రిక్ ధ్రువీకరణతో పాటు ఓటరు గుర్తింపు కార్డు నంబర్ కూడా తప్పనిసరి అని పేర్కొన్నట్లు సమాచారం. అయితే, గత కొన్ని రోజులుగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పలుమార్లు ఇలాగే చెప్పారని, సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్ స్థానంలో ఓటరు గుర్తింపు కార్డును ఉపయోగిస్తామంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. ఇది మోదీ ప్రభుత్వ అధికారిక విధానమేనా? అని ప్రశ్నించారు.

సాయన్న పేరులోనే సాయముందిరా!".. పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి

విజయసాయిరెడ్డి, తన పార్టీ విషయంలో కీలక అడుగు ముందుకేశారు. పార్టీ పేరును అధికారికంగా ప్రకటించకముందే, తన భావజాలాన్ని, లక్ష్యాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఒక సన్నాహక గీతాన్ని గురువారం సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "సాయన్న పేరులోనే సాయముందిరా.. విజయసాయిరెడ్డి అన్న అడుగులోనే విజయముందిరా!" అంటూ సాగే ఈ గీతం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీ పేరును నవంబర్ 11న ప్రకటించనున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రకటనకు కొద్దిరోజుల ముందే ఈ పాటను విడుదల చేయడం ద్వారా, ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. తన అనుచరుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకే ఈ గీతాన్ని విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఒకప్పుడు వైసీపీలో నంబర్ 2గా, అత్యంత కీలక నేతగా చక్రం తిప్పిన విజయసాయిరెడ్డి ప్రస్థానం అనూహ్య మలుపులు తిరిగింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున లోక్‌సభకు పోటీ చేసి ఓటమి పాలైన నాటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు, నాయకత్వానికి క్రమంగా దూరం జరుగుతూ వచ్చారు. ఈ పరిణామాల మధ్య పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆయన, ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు చేసి సంచలనం సృష్టించారు. వైసీపీతో బంధం తెంచుకున్న తర్వాత ఆయన ఏదైనా జాతీయ పార్టీలో చేరతారని లేదా మరో ప్రాంతీయ పార్టీలో కీలక పాత్ర పోషిస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే, ఆ ఊహాగానాలన్నింటికీ తెరదించుతూ, ఆయన సొంతంగానే రాజకీయ శక్తిగా ఎదిగేందుకు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఇప్పుడు కొత్త పార్టీ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు.

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని, ప్రసంగించారు. క్రీడారంగ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా తాము చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటే క్రీడాకారులకు తమ ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దేశ, రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను పెంచే క్రీడాకారులకు అన్నివిధాలా ప్రోత్సాహం కల్పిస్తామని స్పష్టం చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో శ్రీవారి వైభవం - 54 రోజుల్లో 17 కోట్లకు పైగా వ్యూస్

మొదటి పేజి తరువాయి

కోట్లాది మంది భక్తులకు వేంకటేశ్వర స్వామి వారి సేవలు, నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవాలు, తిరుమల విశేషాలను చేరవేసేందుకు సామాజిక మాధ్యమాల వేదికలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో శ్రీవారి నవరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు, ఉత్సవాల సమయంలో, అనంతరం కలిపి దాదాపు 54 రోజుల వ్యవధిలో వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా శ్రీవారి వైభవానికి సంబంధించిన అంశాలను ఏకంగా 17.54 కోట్ల మంది వీక్షించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. బ్రహ్మోత్సవాలు, వాహన సేవలు, ధార్మిక కార్యక్రమాలు, స్వామి వారి దివ్యత్వాన్ని వైభవంగా ప్రతిబింబించే దృశ్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి. డిజిటల్ వేదికల ద్వారా ఉత్సవాలు వీక్షిస్తూ: ప్రత్యక్షంగా తిరుమలకు దేశ



విదేశాల్లోని భక్తులు చేరుకోలేరు. ఈ క్రమంలో వారంతా వివిధ డిజిటల్ వేదికల ద్వారా స్వామివారి ఉత్సవాలను తిలకిస్తూ, ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతున్నారు. దీని ఫలితంగా సోషల్ మీడియాలో టీటీడీకి సంబంధించిన అధికారిక ఖాతాలను అనుసరించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. టీటీడీ దేవస్థానమ్స్, తిరుమల తిరుపతి దేవస్థానమ్స్ పేరుతో ఈ ఖాతాలు ఉన్నాయి. 17 లక్షలు దాటిన సబ్‌స్క్రైబర్లు: బ్రహ్మోత్సవాలకు ముందు సుమారు 14.5 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 17 లక్షలు దాటింది. అదేవిధంగా యూట్యూబ్ ఛానల్ పెట్టిన నెలరోజులకే 6,000 మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో టీటీడీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా సామాజిక మాధ్యమాల ద్వారా భక్తులకు చేరవేసేందుకు ప్రజా సంబంధాల విభాగం భావిస్తోంది. భక్తులను సామాజిక మాధ్యమాల వేదికగా బురిడీ కొట్టిస్తున్న వారు రోజురోజుకూ పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో భక్తులు టీటీడీ అధికారిక ఖాతాల ద్వారానే సమాచారం కోసం చూడాలని అధికారులు సూచిస్తున్నారు.

ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి? మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు. 'ఆర్ఆర్ ట్యాక్స్' అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ



అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు.

7, 8, 9 తేదీల్లో సీఎం కొడంగల్ పర్యటన

మొదటి పేజి తరువాయి

రూ.81 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన, 10.45కు హకీంపేటలో రూ.4 కోట్లతో నాట్కో సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభిస్తారు. 11 గంటలకు రూ.2.35 కోట్లతో నిర్మించిన హకీంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 11.30కు బొంరాస్‌పేటలో రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను, రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.15కు కొడంగల్‌లో రూ.3.80 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. తర్వాత దుద్యాలలో రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను, 1.15కు రూ.12 కోట్లతో నిర్మించిన సమీకృత మండల కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. 1.40కు కోస్గి మండలం నాచారంలో రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కొత్వాల్‌గూడ నుంచి నాచారం వద్ద జాతీయ రహదారి 167ఎన్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2కు శంకుస్థాపన చేస్తారు. 2 గంటలకు కోస్గిలో రూ.6 కోట్లతో నిర్మించిన సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. 2.45కు దౌల్తాబాద్ మండలం బాలంపేటలో రూ.2.35 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, 3.30కు రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్



కళాశాలను ప్రారంభిస్తారు. అనంతరం కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు. 9వ తేదీ సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి కొడంగల్ నివాసం నుంచి హకీంపేటకు బయలుదేరుతారు. రాత్రి 7 గంటల వరకు అక్కడ నిర్వహించే భారీ రైతు బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

రూ.9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులు

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మొత్తం రూ.9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిలో కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వరకు రూ.5,060 కోట్లతో రేడియల్ రోడ్డు-2, ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ.1,410 కోట్లతో 223 కొత్త, అసంపూర్తి బీటీ రహదారుల పనులు, రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎలఐఎస్ రెండో దశ పనులు ఉన్నాయి. విద్యా రంగంలో రూ.118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, రూ.123 కోట్లతో కొడంగల్‌లో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సంబంధించిన పనులు ఉన్నాయి. రూ.41.83 కోట్లతో కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్ స్టాండ్లు, రూ.20 కోట్లతో మద్దూరులో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, రూ.20 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయ సముదాయం, రూ.59.30 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. తిమ్మారెడ్డిపల్లిలో గురులోక మసంద్ ప్రభు మందిరం అభివృద్ధికి రూ.4.45 కోట్లు, కొడంగల్‌లో నిరంజన్ మఠం అభివృద్ధికి రూ.5.10 కోట్లు కేటాయించారు. హకీంపేట ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.10 కోట్లతో పర్యాటక హోటల్ నిర్మాణం, రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నారు. రూ.46.08 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 10 ప్రభుత్వ భవనాలను ఈ పర్యటనలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు.

ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయండి'- రాహుల్‌కు అమిత్ షా కౌంటర్

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్నారని, అందుకే ఓటర్ల జాబితా ప్రక్షాళనను అడ్డుకునేందుకు 'ఓట్ల చోరీ' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేశ పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని అమిత్ షా పేర్కొన్నారు.

పార్లమెంట్‌లో చర్చకు బదులు ఆందోళనలా?

ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ చర్చలకు అత్యున్నత వేదిక అని అమిత్ షా అన్నారు. అలాంటి వేదికలో కీలక అంశాలపై చర్చించకుండా కాంగ్రెస్ అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌ను పనిచేయనివ్వకుండా బయట వీధుల్లో ఆందోళనలు చేస్తూ అరాచకాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. 80 ఏళ్ల ప్రజాస్వామ్యం తమ మోసాలకు లొంగిపోతుందని కాంగ్రెస్ భావిస్తోందా అని ప్రశ్నించారు. పార్లమెంట్, శాసనసభలు, గ్రామాలు, పొలాల్లోనూ బీజేపీ కాంగ్రెస్‌కు తగిన సమాధానం ఇస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయాలని కాంగ్రెస్ భావిస్తే, ఎదుర్కొనేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' యాత్ర రాహుల్ గాంధీకి బలమైన సమాధానమని పేర్కొన్నారు.

ఓటు హక్కు విలువను వివరించిన సీఎం సైనీ

మరోవైపు, హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యానికి అతిపెద్ద బలం సామాన్య పౌరుడి ఓటు అని అన్నారు. సంపద, పలుకుబడి, ప్రముఖ కుటుంబాల మద్దతు లేకపోయినా, పోలింగ్ బూత్‌లో ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు ఉంటుందని వివరించారు. ఆ ఒక్క ఓటు రైతుల కష్టం, కార్మికుల ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, మహిళల ఆశలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్వహించే ఓటర్ల జాబితా సవరణ సాధారణ ప్రక్రియేనని సైనీ అన్నారు. అయితే కాంగ్రెస్ అసత్యాలను ప్రచారం చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి



ప్రాధాన్యమిస్తూ దేశం అభివృద్ధి చెందుతోందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. కాగా రాహుల్ గాంధీ ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ చేసిన ఈ వ్యాఖ్య, దేశంలోని 73 శాతం మంది యువత తామిద్దరి మధ్య చర్చను కోరుకుంటున్నారని చెప్పారు. ప్రధాని మోదీ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేవలం కీలక దేశీయ అంశాలపై చర్చించడానికి వస్తే చాలని ఆయన పిలుపునిచ్చారు. నిరుద్యోగం, దేశ భద్రత, ఆర్థిక వ్యవస్థ వంటి ప్రజా సమస్యలపై దేశ అగ్రనేతలు ఇద్దరూ ఒకే వేదికపై చర్చించడం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

ఢిల్లీ నిరసనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు- నెలరోజుల్లోగా నివేదికను సమర్పించాలని

మొదటి పేజి తరువాయి

హెచ్‌పీసీ తన ప్రాథమిక వాస్తవ నిర్ధరణ నివేదికను నెలలోగా సమర్పించాలని కోరింది. మరిన్ని ఫిర్యాదుల కోసం ఎదురుచూస్తూ కమిటీ తన పనిని నిరవధికంగా వాయిదా వేయకూడదని పేర్కొంది. ఉన్నత స్థాయి కమిటీ వద్ద ఇప్పటికే అందుబాటులో ఉన్న సమాచారంతో ముందుకు సాగాలని స్పష్టం చేసింది. సంబంధిత అధికారుల నుంచి సమాధానాలను కోరాలని, అలాగే కోర్టు గుర్తించిన రెండు ప్రాధాన్యత అంశాలపై తన నివేదికను సమర్పించాలని చెప్పింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

ఆ రెండింటి మధ్య చాలా వ్యత్యాసం ఉంది : సుప్రీంకోర్టు

పిటిషనర్లు, ఇతర సంబంధిత వ్యక్తుల తరఫు న్యాయవాదులను వారి వద్ద ఉన్న ఫిర్యాదులు, వీడియోలు, ఇతర సాక్ష్యాలను ఉన్నత స్థాయి కమిటీ పంపాలని సుప్రీంకోర్టు కోరింది. పిటిషనర్లు సమర్పించామని చెబుతున్న సమాచారానికి, కమిటీకి వాస్తవంగా చేరిన సమాచారానికి మధ్య వ్యత్యాసం ఉందని పేర్కొంది. కమిటీకి దాని పోర్టల్ ద్వారా, ప్రత్యక్షంగా చాలా తక్కువ ఫిర్యాదులు అందాయని వెల్లడించింది. బాధితులు స్వయంగా కమిటీని ఆశ్రయించకపోయినప్పటికీ, వారి తరఫున న్యాయవాదులు, ప్రజాహితం కోసం చేసే పనిచేసే వ్యక్తులు పంపిన సమాచారాన్ని కూడా పరిశీలించాలని హెచ్‌పీసీని సూచించింది. ఢిల్లీ నిరసనల్లో పోలీసుల బలప్రయోగంపై ఉన్నత స్థాయి కమిటీ అక్టోబర్ 31న సమర్పించిన నివేదిక కేవలం స్టేటస్ రిపోర్ట్ మాత్రమేనని తెలిపింది. అందులో ఎలాంటి నిజ నిర్ధరణలు లేవని స్పష్టం చేసింది. గోప్యతను పాటించాల్సిన అసాధారణ కారణాలు ఉంటే తప్ప, కమిటీ సాధారణంగా సంబంధిత నిర్ధరణలను ఇరుపక్షాలతో పంచుకోవాలని అభిప్రాయపడింది.



మాకు ఒక్క ఫిర్యాదు కూడా అందలేదు : సుప్రీంకు తెలియజేసిన కమిటీ


జంతర్ మంతర్ వద్ద సీజేపీ నేతృత్వంలో జరిగిన నిరసనల సందర్భంగా చోటుచేసుకున్న హింస, పోలీసుల బలప్రయోగంపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు నియమించిన ఉన్నత స్థాయి కమిటీ దేశ అత్యున్నత న్యాయస్థానానికి కీలక విషయాలను తెలియజేసింది. ఢిల్లీ నిరసనల సమయంలో జరిగిన హింస వల్ల ప్రభావితమైన ప్రజల నుంచి ఇప్పటి వరకు దాదాపు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని వెల్లడించింది. జులై 20న సీజేపీ నేతృత్వంలో చలో పార్లమెంట్ మార్చ్ సందర్భంగా జరిగిన హింసపై ఫిర్యాదులను ఆహ్వానిస్తూ 149 వార్తాపత్రికల్లో నోటీసులు జారీ చేశామని పేర్కొంది. అయినప్పటికీ ఆన్‌లైన్‌లో గానీ, నేరుగా గానీ దాదాపు ఎటువంటి ఫిర్యాదులూ అందలేదని స్పష్టం చేసింది. తమ ఆన్‌లైన్ పోర్టల్, కార్యాలయ చిరునామా వివరాలను పునరుద్ఘాటిస్తూ అక్టోబర్ 21న మళ్లీ ఫిర్యాదులను ఆహ్వానించినట్లు తెలిపింది. ఈ క్రమంలో జంతర్‌మంతర్ హింసకు సంబంధించిన పిటిషన్లు, వీడియోలు, ఫిర్యాదులను ఉన్నత స్థాయి కమిటీకి బదిలీ చేయాలని ఆదేశించింది సుప్రీంకోర్టు. అదే విధంగా నిర్ణీత వ్యవధిలో మధ్యంతర నివేదికలను సమర్పించాలని కమిటీని కోరింది. మరోవైపు, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనకారులపై పోలీసు చర్యలను ఖండిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన న్యాయవాది శైలేంద్ర మణి కీలక వ్యాఖ్యలు చేశారు. "జంతర్ మంతర్ నిరసనలపై దర్యాప్తునకు ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఒకటి లేదా రెండు రోజుల క్రితం సుప్రీంకోర్టుకు ఒక నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించింది. ఆ నివేదిక నేరుగా కోర్టుకే ఇవ్వడం వల్ల మాకు దాని ప్రతులు అందలేదు. అందువల్ల నివేదికలో ఏముందో కచ్చితంగా చెప్పలేం. అయినప్పటికీ కోర్టు కొన్ని పరిశీలనలు చేసి నివేదికలోని కొన్ని వాక్యాలను చదివి వినిపించింది. అధికారిక వెబ్‌సైట్ ద్వారా చాలా తక్కువ సంఖ్యలో ఫిర్యాదులు అందాయని, వాస్తవానికి మరిన్ని ఫిర్యాదులు వస్తాయని ఆశించామని తెలిపింది. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 2కి వాయిదా పడింది." అని శైలేంద్ర మణి పేర్కొన్నారు.

సంపాదకీయం

ఇతర దేశాల్లో 'సర్' ఇలా..!

పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్న మిగతా దేశాల్లో ఓటర్ల జాబితాలు ఎలా తయారవుతాయి? భారత్ తరహా 'సర్' పద్ధతిని ఆయా దేశాల్లో అమలు చేస్తారా? దేశంలో ఓటర్ల జాబితా నవీకరణ వివాదాస్పదమైన నేపథ్యంలో ఇవి పరిశీలించాల్సిన అంశాలయ్యాయి. సాధారణంగా ఓటర్ల జాబితాల సవరణలో పేర్ల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులు, వివరాలు సరిదిద్దడం వంటివి జరుగుతూనే ఉంటాయి. అయితే భారత్‌లో ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో ఓటర్ల అర్హతలను విస్తృతంగా పరిశీలించి జాబితాలను సమగ్రంగా సవరించడంపై దృష్టి పెట్టారు. అమెరికా విధానం ఈ విషయంలో ప్రత్యేకంగా గమనించదగినది. అక్కడ దేశవ్యాప్తంగా ఒకే కేంద్ర సంస్థ రూపొందించే ఏకీకృత ఓటర్ల జాబితా లేదు. ఓటర్ల నమోదు, జాబితాల నిర్వహణ ప్రధానంగా రాష్ట్రాలు, స్థానిక ఎన్నికల అధికారుల పరిధిలో ఉంటాయి. నార్త్ డకోటా మినహా మిగతా రాష్ట్రాల్లో ఓటు వేయడానికి సాధారణంగా ముందస్తు నమోదు అవసరం. రాష్ట్రాన్ని బట్టి ఆన్‌లైన్, తపాలా లేదా ప్రభుత్వ కార్యాలయాల ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. మరణాలు, చిరునామాల మార్పులు, అర్హతకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి జాబితాలను నవీకరిస్తారు. ఒక వ్యక్తి ఓటు వేయలేదనే కారణంతోనే అతని పేరును తొలగించడానికి సమాఖ్య చట్టం అనుమతించదు. జాబితాల శుద్ధి ప్రక్రియలకూ చట్టపరమైన పరిమితులు ఉంటాయి. అమెరికాలోనూ ఓటర్ల వివరాల పరిశీలన జరుగుతుంది. కానీ అది భారత్‌లోని ఎస్ఐఆర్ తరహాలో కేంద్రీకృత ప్రక్రియ కాదు. రాష్ట్రాలవారీగా నిరంతర నవీకరణ ఉంటుంది. జర్మనీలో నివాస నమోదు వ్యవస్థ ఎన్నికల ప్రక్రియకు కీలకం. పౌరులు నివాస చిరునామాను సంబంధిత స్థానిక సంస్థల్లో నమోదు చేసుకున్నప్పుడు, ఆ సమాచారం ఆధారంగా అర్హులైన ఓటర్ల జాబితాలను రూపొందిస్తారు. అందువల్ల ప్రతి ఎన్నికకు ముందు ప్రతి ఒక్కరూ మళ్లీ మొదటి నుంచి నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉండదు. నివాస మార్పులు, ఇతర పరిపాలనా వివరాలు నవీకరించడం ద్వారా జాబితాల కచ్చితత్వాన్ని కాపాడే ప్రయత్నం జరుగుతుంది. అయితే అర్హతలు, ఎన్నికల రకాన్ని బట్టి నిబంధనలు మారవచ్చు.ఆస్ట్రేలియాలో ఎన్నికల సంఘం ప్రభుత్వ విభాగాల నుంచి లభించే సమాచారాన్ని ఉపయోగించి ఓటర్ల వివరాలను నవీకరిస్తుంది. అర్హులైన పౌరులు జాబితాలో నమోదు అయ్యేలా చూడటానికి ప్రత్యక్ష నమోదు, సమాచార సరిపోలిక వంటి విధానాలకు ప్రాధాన్యం ఇస్తారు. కెనడాలోనూ జాతీయ ఓటర్ల రిజిస్టర్ నిర్వహిస్తారు. పన్నుల శాఖ సహా వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి లభించే సమాచారంతో వివరాలను సరిచూస్తారు. చిరునామా మారినవారి వివరాలను నవీకరించడం ద్వారా ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు ప్రయత్నిస్తారు. ఈ దేశాల్లో జాబితాల కచ్చితత్వంతో పాటు, అర్హులైనవారు నమోదు ప్రక్రియలో వెనుకబడిపోకుండా చూడటానికీ ప్రాధాన్యం ఉంటుంది. బ్రిటన్‌లో వ్యక్తిగత ఓటరు నమోదు విధానం అమల్లో ఉంది. స్థానిక ఎన్నికల నమోదు అధికారులు జాబితాలను నిర్వహిస్తూ, వార్షిక తనిఖీలు, ప్రభుత్వ రికార్డుల ఆధారంగా వివరాల సవరణ చేపడతారు. ఫ్రాన్స్, స్వీడన్ వంటి దేశాల్లోనూ జనాభా, నివాస నమోదు వ్యవస్థలు ఎన్నికల నిర్వహణకు ఉపయోగపడతాయి. పౌరసత్వం, నివాస అర్హత, ఎన్నికల స్వభావం, స్థానిక చట్టాల ఆధారంగా నమోదు ప్రక్రియలు మారుతుంటాయి. ఈ పద్ధతులు భారత్‌కు ముఖ్యమైన పాఠాలను అందిస్తున్నాయి. ఓటర్ల జాబితాల సమగ్ర సవరణను ఒక ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టాల్సిన పరిస్థితులు రావచ్చు. కానీ దానికి ముందు నిరంతర నవీకరణ వ్యవస్థను బలోపేతం చేయడం మరింత ప్రయోజనకరం. జనన, మరణాల నమోదు, చిరునామా మార్పులు, ప్రభుత్వ రికార్డుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచాలి. ఆధార్ వంటి గుర్తింపు పత్రాలను ఉపయోగించినా, వాటి ఆధారంగా మాత్రమే ఓటు హక్కును నిర్ణయించకుండా ఎన్నికల చట్టాలు నిర్దేశించిన అర్హతలనే ప్రాతిపదికగా తీసుకోవాలి. పేరు తొలగించే ముందు సంబంధిత వ్యక్తికి సమాచారం అందించడం, అభ్యంతరాలు తెలిపేందుకు తగిన సమయం ఇవ్వడం, నిర్ణయానికి కారణాలను వెల్లడించడం అవసరం. రాజకీయ పార్టీలకు, పౌర సమాజానికి పారదర్శక పరిశీలనలో భాగస్వామ్యం కల్పించాలి. ఓటర్ల జాబితాల సవరణ అనేది పౌరుల ప్రజాస్వామిక హక్కుతో ముడిపడిన బాధ్యత. జాబితాల్లో అనర్హుల పేర్లు ఉండకూడదు, అంతకంటే ముఖ్యంగా అర్హులైన ఒక్క పౌరుడి పేరు కూడా అన్యాయంగా తొలగిపోకూడదు. అంతర్జాతీయ విధానాల్లో ఏ పద్ధతిని అనుసరించినా పారదర్శకత, ప్రజలకు అందుబాటు, అప్పీలు చేసుకునే అవకాశం, అర్హులైన ప్రతి ఓటరుకు హక్కు రక్షణ అనేవే ప్రాధాన్య సూత్రాలుగా ఉండాలి. ఓటర్ల జాబితా శుద్ధి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి తప్ప, ఓటు హక్కుపై అనుమానాలు పెంచకూడదు.

క్వాంటమ్ కంప్యూటింగ్‌లో భారత్‌దే భవిత



క్వాంటమ్ కంప్యూటింగ్ విషయంలో భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే అత్యధిక క్వాంటమ్ స్టార్టప్‌లు ఉన్న దేశాల సరసన చేరింది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని ప్రైవేటు రంగం మరిన్ని పెట్టుబడులతో ముందుకు రావాల్సిన అవసరముందని ఐబీఎం ఇండియా, దక్షిణాసియా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్(సీటీవో) డాక్టర్ అమిత్ సింఘీ పేర్కొన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక వసతులు ఉన్న దేశాల్లో ఒకటిగా భారత్ నిలవగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఐబీఎం రీసెర్చ్ ఇండియా, ఏఐ ఫర్ జీ, సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్ ల్యాబ్ డైరెక్టర్‌గానూ వ్యవహరిస్తున్న సింఘీతో 'ఈనాడు' ప్రతినిధి బెజవాడ వెంకటేశ్వర్లు ఇంటర్వ్యూ... అమెరికా, చైనా, ఐరోపా దేశాలతో పోలిస్తే ప్రస్తుతం క్వాంటమ్ కంప్యూటింగ్‌లో భారత్ ఏ స్థాయిలో ఉంది? ఈ రంగంలో అంతర్జాతీయ శక్తిగా ఎదగడానికి మన దేశం చేయాల్సిందేమిటి? క్వాంటమ్ టెక్నాలజీకి సంబంధించి ప్రత్యేక వ్యూహం కలిగిన అతికొద్ది దేశాల్లో భారత్ ఒకటి. నేషనల్ క్వాంటమ్ మిషన్ ద్వారా దేశీయ క్వాంటమ్ వ్యవస్థకు విధానపరమైన సహకారం లభించనుంది. తద్వారా దీర్ఘకాలిక సామర్థ్యాలు అందివస్తాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీలోని ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్-2తో అత్యంత శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటింగ్ వసతులు ఉన్న దేశాల్లో ఒకటిగా భారత్ నిలవగలదు. అయితే ఇండియా తన విజ్ఞానాన్ని, పరిశోధనలనూ... వ్యాపారులకూ సమాజానికీ ప్రయోజనం చేకూర్చేలా, సమస్యలను పరిష్కరించేలా ఉపయోగించాలి. పరిశోధన-అభివృద్ధికి పెద్దపీట వేసి, అంతర్జాతీయ స్థాయిలో పోటీనిచ్చేలా మేధో సంపత్తి(ఐపీ)ని సృష్టించుకోవాలి. అందుకుగాను పరిశోధకులు, స్టార్టప్‌లు కలిసి కొత్త అల్గారిథమ్‌లు, సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌ను అభివృద్ధి చేయాలి. క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రస్తుతం సంప్రదాయ కంప్యూటర్లకు సాధ్యంకాని క్లిష్టమైన సమస్యలను పరిశోధించే దశలో ఉంది. ఈ టెక్నాలజీ వాణిజ్యపరంగా అందుబాటులోకి రావడానికి మరికొంత సమయం పట్టొచ్చు. ముఖ్యంగా హార్డ్‌వేర్, ఎర్రర్ కరెక్షన్, అల్గారిథమ్‌లలో పురోగతి సాధించడంపై ఇది ఆధారపడి ఉంటుంది. ఐబీఎంలో క్వాంటమ్ కంప్యూటర్ల సామర్థ్యాన్ని పెంచి, లోపాలను తగ్గించే వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నాం. పరిశ్రమలు, పరిశోధనలకు ఉపయోగపడే అంశాలపై పనిచేస్తున్నాం. మన దేశంలో పరిశోధనా ఫలితాలను ఆచరణాత్మక పరిష్కారాలుగా తీర్చిదిద్దడమే ప్రధాన సవాలు. ఇందుకు ప్రత్యేక నైపుణ్యాలు ఉన్న శాస్త్రవేత్తలు, వ్యాపార నిపుణుల సంఖ్య పెరగాలి. దీర్ఘకాలిక నిధులు, మౌలిక వసతులు, మార్కెట్ ఆధారిత వాణిజ్యీకరణకు స్పష్టమైన మార్గాలను రూపొందించుకోవాల్సి ఉంది. క్వాంటమ్ సాంకేతికతల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం, రాష్ట్రాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా నేషనల్ క్వాంటమ్ మిషన్ ద్వారా స్టార్టప్‌లకు మద్దతు లభిస్తుంటే, పరిశోధన-అభివృద్ధి-వినూత్నత(ఆర్‌డీఐ) ఫండ్ ద్వారా డీప్‌టెక్ సంస్థలకు దీర్ఘకాలిక పెట్టుబడి అవకాశాలు ఏర్పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్వాంటమ్ వ్యాలీని అభివృద్ధి చేయడంతో పాటు స్టార్టప్‌లకు ప్రోత్సాహకాలు అందజేస్తోంది. ప్రైవేటు రంగం వీటిని సద్వినియోగం చేసుకుని వెంచర్, ఆర్‌అండ్‌డీ, పరిశోధన వాణిజ్యీకరణలో మరింత చురుగ్గా పెట్టుబడులు పెట్టాలి. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంచి మార్కెట్ అవసరాలను తీర్చే ఉత్పత్తులను తీసుకురావాలి. తద్వారా కొత్త వ్యాపార అవకాశాలు అందివస్తాయి. దేశీయ క్వాంటమ్ రంగానికి అవసరమైన పరిశోధన, సామర్థ్యాల పెంపు, స్టార్టప్‌ల అభివృద్ధికి ఐబీఎం ఎలాంటి కృషి చేస్తోంది? ఐఐటీ మద్రాస్‌తో కలిసి 'ఎన్‌పీటీఈఎల్' ద్వారా 'ఇంట్రొడక్షన్ టు క్వాంటమ్ కంప్యూటింగ్' కోర్సును ఐబీఎం అందిస్తోంది. బిట్స్‌పిలానీ గోవా క్యాంపస్ పరిశోధకులు ఐబీఎం క్వాంటమ్ కంప్యూటర్‌తో 'హైఎనర్జీ ఫిజిక్స్'లో మంచి ఫలితాలు సాధించారు. ప్రపంచ 'క్వాంటమ్ అడ్వాంటేజ్ ట్రాకర్'లో ఇండియా నుంచి నమోదైన తొలి ఫలితమిదే. అమరావతిలో ఐబీఎం క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడం వల్ల దేశానికి ఒనగూడే ప్రయోజనాలేంటి? ముందుగా ఏయే రంగాల్లో మార్పులు వస్తాయంటారు? అమరావతిలోని 'ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్-2' ద్వారా పరిశోధకులు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు అత్యాధునిక క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థను వాడి అల్గారిథమ్‌లను అభివృద్ధి చేసి పరీక్షించగలుగుతారు. తద్వారా జపాన్ వంటి దేశాల మాదిరిగా మన దగ్గర కూడా విస్తృతమైన పరిశోధన-ఆవిష్కరణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చు. ఏపీ ప్రభుత్వం, ఐఐటీ-మద్రాస్, ఐఐటీ-తిరుపతి కలిసి అమరావతిలో 'క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్'ను అభివృద్ధి చేస్తున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, డెవలపర్లకు సాంకేతిక సహకారం అందించి, మార్గదర్శనం చేయడం ద్వారా ప్రయోజనకరమైన ప్రాజెక్టులను ప్రోత్సహించాలన్నది దీని లక్ష్యం. అయితే మొదట జీవశాస్త్రాలు, ఆవిష్కరణలు, మెటీరియల్ సైన్స్, ఆర్థిక సేవలు, ఇంధనం, లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన అప్లికేషన్లను అందించవచ్చు. క్రమంగా పరిశోధనా సామర్థ్యాలను పెంచుకుని, ప్రయోజనకరమైన పరిష్కారాలను అభివృద్ధి చేసుకోవచ్చు. 2030 నాటికి ప్రపంచ క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో భారత్ పాత్ర ఎలా ఉండనుంది? అందుకోసం ఎలాంటి మౌలిక వసతులు, పారిశ్రామిక సహకారం అవసరమవుతాయి? ప్రస్తుతం మన దగ్గర కంపెనీలు ఇంకా క్వాంటమ్ టెక్నాలజీ ఉపయోగాలను అర్థం చేసుకునే దశలోనే ఉన్నాయి. కానీ, నాలుగైదు ఏళ్లలో క్వాంటమ్ అల్గారిథమ్స్, క్వాంటమ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, అప్లికేషన్ డిస్కవరీ వంటి అంశాల్లో భారత్ నాయకత్వ స్థాయికి చేరే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే, ఇవి విస్తృతమైన పరిశోధనలకు ఆస్కారం ఉన్న రంగాలు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమల మద్దతు, పెట్టుబడులు పెరగాలి.

బియ్యం బంగారమాయే!



దేశంలోనే ప్రధాన వరి ఉత్పత్తి రాష్ట్రాల్లో ఒకటిగా పేరొందిన తెలంగాణలో ఇప్పుడు బియ్యం ధరలు సామాన్యులకు భారంగా మారుతున్నాయి. ముఖ్యంగా సన్న బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో మధ్యతరగతి, పేద కుటుంబాల బడ్జెట్‌పై ప్రభావం పడుతోంది. అసలు తెలంగాణలో బియ్యం ధరలు పెరగడానికి దారితీస్తున్న పరిస్థితులేమిటి? ధరల నియంత్రణకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలేమిటి? రైతులకు గిట్టుబాటు ధర లభించడం ఎంత ముఖ్యమో, వినియోగదారులకు నాణ్యమైన బియ్యం అందుబాటు ధరలో లభించడం కూడా అంతే ముఖ్యం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బియ్యం ధరలు పెరగడానికి దారితీస్తున్న అసలు కారణాలేమిటి? సాగు విస్తీర్ణం తగ్గడం, సరఫరా వ్యవస్థలో మార్పులు ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయి?

తగ్గుతున్న సాగు విస్తీర్ణం.. పెరుగుతున్న ధరలు

తగ్గుతున్న వరి సాగు విస్తీర్ణం, వాతావరణ మార్పులు, ఇతర రాష్ట్రాల నుంచి పెరుగుతున్న ధాన్యం డిమాండ్, వ్యాపారుల నిల్వలు వంటి అంశాలు ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై నెలకొన్న ఆందోళనలు వరి దిగుబడిపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.. గత ఏడాదితో పోలిస్తే వరి సాగు విస్తీర్ణం తగ్గడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణంగా మారింది. తెలంగాణలో పండే నాణ్యమైన సన్న రకం ధాన్యానికి ఇతర రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు తెలంగాణ రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో స్థానిక మిల్లర్లు, వ్యాపా రులకు అందుబాటులో ఉండే ధాన్యం పరిమాణం తగ్గి బహిరంగ మార్కెట్లో బియ్యం సరఫరాపై ప్రభావం పడుతోంది.

ముందస్తు నిల్వలు.. వ్యాపారుల కొనుగోళ్లు

ప్రభుత్వం సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం, రైతులకు బోనస్ అందించడం వల్ల రైతులకు మేలు జరుగు తున్నప్పటికీ, బహిరంగ మార్కెట్లో మిల్లర్లు, వ్యాపారులకు అందుబాటులో ఉండే ధాన్యం పరిమాణంపై ప్రభావం పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో బియ్యం ధరలు మరింత పెరుగుతాయనే అంచనాలతో కొందరు వ్యాపారులు ముందుగానే బియ్యం నిల్వలు చేసుకుంటున్నారనే చర్చ మార్కెట్లో ఉంది. దీనికి తోడు మిల్లింగ్, విద్యుత్, రవాణా, ప్యాకింగ్ ఖర్చులు కూడా ధరల పెరుగుదలకు తోడవుతున్నాయి.

బియ్యం ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు..

వరి సాగు ఖర్చుల పెరుగుదల ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, డీజిల్, కూలీల ఖర్చులు పెరగడం. వాతావరణ పరిస్థితులు అకాల వర్షాలు, వరదలు, కరువు కారణంగా వరి దిగుబడి తగ్గడం. ఉత్పత్తి తగ్గడం దీంతో సాధారణంగానే మార్కెట్లో బియ్యం సరఫరా తగ్గుతుంది. రవాణా ఖర్చులు డీజిల్ ధరలు, రవాణా ఛార్జీలు పెరగడం వల్ల బియ్యం ధరలు పెరుగుతాయి. నిల్వలు తగ్గడం ప్రభుత్వ, ప్రైవేటు గోదాముల్లో బియ్యం నిల్వలు తగ్గడం. ఎగుమతుల ప్రభావం బియ్యం ఎగుమతులు పెరగడం లేదా ఎగుమతి విధానాల్లో మార్పులు రావడం వల్ల దేశీయ మార్కెట్‌పై ప్రభావం పడవచ్చు. మధ్యవర్తుల ప్రభావం వ్యాపారుల నిల్వ లు, హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లో ధరల మార్పులు. వినియోగదారుల డిమాండ్ పండుగలు, శుభకార్యాలు, ఇతర అవసరాల సమయంలో బియ్యం వినియోగం పెరగడం. మిల్లింగ్ ఖర్చులు వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చే మిల్లుల విద్యుత్, నిర్వహణ, కార్మికుల ఖర్చులు పెరగడం. ప్రభుత్వ విధానాలు కనీస మద్దతు ధర (మీర్రా), ధాన్యం కొనుగోళ్లు, నిల్వలు, దిగుమతిఎగుమతి విధానాల్లో మార్పులు మార్కెట్ ధరలను ప్రభావితం చేయడం.

ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు..

మార్కెట్‌లో బియ్యం కృత్రిమ కొరత లేకుండా చూడాలి. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలను అరికట్టాలి. ప్రభుత్వ గోదాముల్లో నిల్వలను అవసరమైనప్పుడు మార్కె ట్లోకి విడుదల చేయాలి. రైతులకు సాగు ఖర్చులకు అనుగుణంగా మద్దతు ధర కల్పించాలి. పేద ప్రజలకు సబ్సిడీపై నాణ్యమైన బియ్యం అందించాలి. బియ్యం ధరల పెరుగుదలకు ఒకే కారణం ఉండదు. ఉత్పత్తి, సరఫరా, సాగు ఖర్చు లు, ప్రభుత్వ విధానాలు, మార్కెట్ పరిస్థితులు అన్నీ కలిసి ప్రభావం చూపుతాయి. బియ్యం ధరల సమస్యను కేవలం రిటైల్ ధరల నియంత్రణతో పరిష్కరించలేం. రైతుకు న్యాయ మైన ప్రతిఫలం అందించడం, మధ్యవర్తిత్వ ఖర్చులను తగ్గిం చడం, సరఫరా వ్యవస్థలో పారదర్శకత పెంచడం, వినియోగదారుడికి అందుబాటు ధరలో ఆహారం అందించడం సమాంతరంగా జరగాలి. వ్యవసాయ ఉత్పత్తి, మార్కెట్ నిర్వ హణ, వాతావరణ మార్పులకు అనుగుణమైన సాగు విధానా లపై ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే ధరల హెచ్చు తగ్గులను సమర్థంగా ఎదుర్కోవచ్చు. రైతు సంక్షేమం, ఆహార భద్రత, వినియోగదారుల ప్రయోజనాలు పరస్పర విరుద్ధమైనవి కావు. సరైన విధానాలతో ఈ మూడింటి మధ్య సమతుల్యత సాధించడమే దీర్ఘకాలిక పరిష్కారం.

స్కూళ్లను గాలికొదిలి పేరు మార్పులా?



తెలంగాణ స్టేట్ సెకండరీ ఎడ్యుకేషన్ సొసైటీ పరిధిలో విద్యాశాఖకు అనుబంధంగా మాడల్ స్కూళ్లు నడుస్తున్నాయి. వీటిని తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా మార్చుతామంటూ ప్రభుత్వం రూ.787 కోట్లతో ప్రణాళికను రూపొందించింది. మాడల్ స్కూళ్లలో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉన్నది. కానీ కొత్తగా ఒకటి నుంచి 5వ తరగతి వరకు ప్రవేశపెడుతామని ప్రభుత్వం చెప్తున్నది. ఒక్కో పాఠశాలకు రూ.3 కోట్ల చొప్పున రూ.582 కోట్లు అవసరమని విద్యాశాఖ అంచనా వేసింది. ఏఐఐబీ నుంచి తీసుకునే రుణంలో కొంత మాడల్ స్కూళ్లకు కేటాయిస్తామని పేర్కొన్నది. మాడల్ స్కూళ్ల కోసం మొత్తం రూ.787.54 కోట్లు కావాలని పేర్కొన్నది. అందులో ఏఐఐబీ రుణం నుంచి 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటా 30 శాతం ఖర్చు చేయనున్నట్టు వెల్లడించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులేవైనా వస్తే.. వాటిని సర్కార్ తన వాటాగా కేటాయించే యోచనలో ఉన్నది. సీఎస్ఆర్ నిధుల కోసం ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ పబ్లిక్ ట్రస్టును ఏర్పాటు చేసింది. ఒకవేళ సీఎస్ఆర్ నిధులు రాకుంటే ఈ ప్రతిపాదన చెట్టెక్కుతుందా? ప్రభుత్వం నుంచి స్పష్టతలేదు. మరోవైపు మాడల్ స్కూల్ టీచర్లు తమ 12 రకాల డిమాండ్లను పరిష్కరించాలని ఆందోళనకు సిద్ధమవుతున్నారు. పాఠశాల విద్యాశాఖలో మాడల్ స్కూళ్ల విలీనం, 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా వేతనాల చెల్లింపు, జీవోల అమలు, టీజీటీలకు నోషనల్ సర్వీస్, ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు వంటివి ప్రధానమైన డిమాండ్లు. తుది ఆర్థిక ప్రయోజనాలు చెల్లించడం, ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయడం కూడా ఉన్నాయి. ఇవన్నీ టీచర్ల దీర్ఘకాలిక ప్రయోజనాలకు సంబంధించిన అంశాలే తప్ప, తక్షణ ఆర్థిక భారంగా పరిగణించాల్సిన అవసరం లేదు. 194 మాడల్ స్కూళ్లలో మొత్తం 3,880 పోస్టులకు గాను 1,080 ఖాళీగా ఉన్నాయి. ఇందులో సుమారు 97 ప్రిన్సిపాల్, 560 పీజీపీ, 423 టీజీటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ పోస్టుల భర్తీ జరగాలి. డీఏ బకాయిల పెండింగ్, సీపీఎస్ నిధుల సెటిల్మెంట్ చేయాలి. విద్యార్థులకు హాస్టల్ వసతి, రవాణా సౌకర్యం లేదు. బాలికలకు హాస్టల్ వసతులు అరకొరగా ఉన్నాయి. తాగునీరు, టాయిలెట్స్, ల్యాబ్, లైబ్రరీ సరిగా లేవు. కొన్ని స్కూల్స్ పక్కనే డంపింగ్ యార్డులు ఉండటం వల్ల పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ప్రభుత్వం రూ.787 కోట్లతో చేపడుతామని చెప్తున్న ప్రణాళికలో పధానమైన సమస్యలేవీ పేర్కొనలేదు. రాష్ట్రంలో బాలికలకు ప్రత్యేకంగా 495 కేజీబీవీ విద్యాలయాలు, వివిధ గురుకులాలు రెసిడెన్షియల్ విధానంలో ఉన్నాయి. మాడల్ స్కూళ్లు తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ సొసైటీ పరిధిలో ఉండగా, కేజీబీవీలు సమగ్ర శిక్షా అభియాన్ పరిధిలో, గురుకులాలు ఐదు రకాల సొసైటీల నిర్వహణలో ఉన్నాయి. గురుకులాలు నేరుగా విద్యాశాఖతో సంబంధం లేకుండా ఉండగా, మాడల్ స్కూళ్లు, కేజీబీవీలు విద్యాశాఖకు అనుబంధంగా ఉన్నాయి. అయినప్పటికీ విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ లేదు. వీటిపై రాష్ట్ర విద్యాశాఖ, విద్య శిక్షణ పరిశోధనా సంస్థ అకడమిక్ వ్యవహారాల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఏమీ లేదు. అకడమిక్ పర్యవేక్షణ లేకపోవడంతో విద్యాప్రమాణాల పరిశీలన, మూల్యాంకనం విద్యాశాఖతో సంబంధంలేని అధికారుల చేతుల్లో నడుస్తున్నాయి. ప్రభుత్వరంగంలోని పాఠశాలలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలు మాత్రమే విద్యాశాఖ పర్యవేక్షణలో ఉన్నాయి. అన్ని స్కూళ్లలో ఒకే సర్వీస్ నిబంధనలు లేకపోవడం చాలా సమస్యలకు దారి తీస్తున్నది.ప్రభుత్వం నిధుల కొరత సాకుతో మౌలిక వసతుల కల్పన కోసం సీఎస్ఆర్ నిధులను, అప్పుల ద్వారా పాఠశాలలను నిర్వహిస్తాననే మైండ్ సెట్ నుంచి బయటపడాలి. కొఠారి కమిషన్ సూచించినట్టుగా రాష్ట్ర బడ్జెట్‌లో 10% నిధులను విద్యకు కేటాయించి, పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించి, విద్యావ్యవస్థను పటిష్టం చేయాలి. ఉపాధ్యాయుల సర్వీసు సంబంధమైన సమస్యలతో పాటు, ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి. పాఠశాల విద్యాశాఖను కాపాడడంతోపాటు, మాడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేసి, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి.

అంకిరావుపల్లి లో పశు పునరుత్పత్తి చికిత్స శిబిరం...

(యస్.పి. మల్లికార్జున సాగర్)



కొల్లాపూర్, నవంబర్ 4 నాగర్ కర్నూల్ జిల్లా పశు సంవర్ధక శాఖ సహకారం తో జిల్లా పశుగుణాభివృద్ధి సంఘం కొల్లాపూర్ మండలం అంకిరావు పల్లి గ్రామం లో బుధవారం పశు పునరుత్పత్తి చికిత్స శిబిరం ను పశు వైద్యశాఖ అధికారులు నిర్వహించారు. ఇట్టి శిబిరం లో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన కార్యక్రమం ను గ్రామ సర్పంచ సురేష్ , మాజీ సర్పంచ్ కృష్ణయ్య , రైతుల, పశు పోషకుల సమక్షం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. జె. పాల్ పశువులకి గర్భకోశ వ్యాధి చికిత్స నివారణ చికిత్సలు నిర్వహించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శనలో చూడలకు నటల నివారణ మందులు క్యాల్షియం మందులు విటమిన్ ఏ ఇంజక్షన్లు పశువులకు పశువైద్యాధికారులు ఇచ్చారు. ఈ సందర్భం గా డాక్టర్ మాట్లాడుతూఏ లి నో ప్రభావం ద్వారా పాడి రైతులు ఎదుర్కొనే సమస్యలను రైతులు అధిగమించాలని వారికి కావాల్సిన సూచనలు మరియు పశుగ్రాస సాగు గురించి తెలియజేశారు. పశువులను సరైన టైంలో ఎదకు వచ్చే విధం గా వారికి కావలసిన మినరల్ మిక్చర్ క్యాల్షియం మరియు నట్టల నివారణ మందులు ఇచ్చి వాటిని సరైన టైంలో ఎదకువచ్చే విధం గా చేసుకుంటే పాడు రైతులు ఆర్థికం గా బాగుపడతారని రైతులకు పశు వైద్యాధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమము లో గ్రామ సర్పంచి టి. సురేష్ , మాజీ సర్పంచ్ కృష్ణ , మండల పశు వైద్యాధికారి డాక్టర్ జిజే పాల్ , కారంగి నరసింహ, గోపాల మిత్ర సూపర్వైజర్ శ్రీనివాసులు, గోపాల మిత్రులు శివరాములు, శివుడు, సూరిబాబు, మైత్రినరసింహ, పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ మత్సకార దినోత్సవ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలి

(యస్.పి. మల్లికార్జున సాగర్).



కొల్లాపూర్, నవంబర్ 4, కొల్లాపూర్ పట్టణ (అసెంబ్లీ నియోజకవర్గ) కేంద్రం లో నవంబర్ 21 తేదీ నాడు నిర్వహించ బోయే ప్రపంచ మత్స్య కార దినోత్సవ కార్యక్రమం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లోని మత్స్యకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మత్స్య కార్మిక సంఘం నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాసులు మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు. నవంబర్ 21న నిర్వహించే ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమ నిర్వహణ కోసం బుధవారం కొల్లాపూర్ పట్టణం లోని శ్రీ గంగాభవాని ఆలయం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ మత్స్య కార సంఘం అధ్యక్షుడు గడ్డి గోపుల శివప్రసాద్ ఆధ్వర్యం లో సమీక్ష సమావేశాన్ని మత్సకారులు నిర్వహించుకున్నారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు , మత్స్య కార్మిక నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాసులు హాజరైనారు.సమావేశం లో డాక్టర్ పగిడాల శ్రీనివాసులు మాట్లాడుతూ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లోని ఏడు మండలాల మత్స్య సహకార సంఘ సొసైటీ అధ్యక్షులను గ్రామ సొసైటీ అధ్యక్షులను సభ్యులను మరియు కుల బంధువులను బహుజన బిడ్డలను అందర్నీ కలుపుకొని ఈ యొక్క మత్స్య కార సభను విజయవంతం తగిన సూచనలు కార్యక్రమాల గురించి చర్చించారు. నవంబర్ 21వ తేదీన కొల్లాపూర్ లో నిర్వహించనున్న ప్రపంచ మత్స్య కారా దినోత్సవం కార్యక్రమానికి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మత్స్య కార్మికులందరూ తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ మత్స్య కార్మికుల ఐక్యతను చాటుకోవాలనిడాక్టర్ పగిడాల శ్రీనివాసులు మత్స్యకార సంఘ సభ్యులకు మత్స్యకార కుల బంధువులకు విజ్ఞప్తి చేస్తూ పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్య క్రమం లో డీ ఎఫ్ సి ఎస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆంజనేయులు , కొల్లాపూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య , దుర్గేష్ , కొమ్ము ఆంజనేయులు , ఉరి హరికృష్ణ, కొల్లాపూర్ పట్టణంలోని మత్స్య కార్మికులు వివిధ గ్రామాల నుండి వచ్చిన మస్య కార్మిక సంఘ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి



కేశంపేట నవంబర్ 4,మండలంలోని రైతుల పంట పొలాలను పరిశీలించిన సిపిఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తీవ్రమైన వర్షాభావ కరువు పరిస్థితుల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయి తీవ్ర అవస్థలో ఉన్న రంగారెడ్డి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం డిమాండ్ చేశాడు బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ఓరుగంటి యాదయ్య కే రామస్వామి ఎం యాదిరెడ్డి.బుద్ధుల జంగయ్య టి రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు సామెడి శేఖర్ రెడ్డి ఎం శ్రీను నాయక్ పల్మాటి యాదయ్య ఎం ప్రభు లింగం.పి శివకుమార్ ఎం పవన్ చౌహాన్ ఆర్ యాదగిరి వడ్ల సత్యనారాయణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి చంద్ర బాబు తదితర పార్టీ నాయకులతో కలిసి ఈరోజు కేశంపేట మండలం ఇప్పలపల్లి వేముల గ్రామాలను సందర్శించి ఎండిపోయిన. పత్తి మరియు వడ్ల చేను మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న తీవ్రమైన కరువు చాయలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ద్వారా రాష్ట్రాన్ని మొత్తం కరువు ప్రాంతంగా ప్రకటించే విధంగా ఒత్తిడి తేవాలని దీనికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ఆయన సూచించారు రాబోయే ఆరు నెలలు చాలా తీవ్రమైన గడ్డు పరిస్థితులు ప్రజలు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వాలు సాగునీటి వసతి కరెంటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని ఆయన డిమాండ్ చేశారు అలాగే ఈ ఆరు నెలలు ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదవాడికి 10 కిలోల బియ్యం పప్పు దినుసులు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశాడు ఎండిపోయిన మొక్కజొన్న పంటకు 15 వేల చొప్పున వరి పంటకు 30 వేల చొప్పున పత్తికి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు రైతులు బ్యాంకులలో పంటలు వేసుకోవడానికి తీసుకున్న రుణాలను మొత్తాన్ని ఏకకాలంలో రద్దు చేయాలని ఆయన కోరారు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టు పూర్తి చేసి ఈ జిల్లాకు సాగునీరు త్రాగునీరు అందించాల్సిన ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుతో దీనిని బొంద పెట్టారని ఆయన విమర్శించారు రంగారెడ్డి జిల్లాలో 27 మండలాలు కరువు పరిస్థితుల్లో ఉన్నందున మొత్తం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

కరువు బారిన పడిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ప్రకటించాలి.

సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి.



తెలకపల్లి నవంబర్ 4తీవ్రమైన కరువు పరిస్థితుల కారణంగా వివిధ పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర కరువు పరిశీలన బృందం పల్లా వెంకటరెడ్డి నాయకత్వంలో నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా తెలకపల్లి,బల్మూరు, ఉప్పునుంతల అచ్చంపేట అమ్రాబాద్ పదర మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేసి ఎండిపోయిన పంటలను సిపిఐ బృందం పరిశీలించింది.ప్రధానంగా వర్షాభావ పరిస్థితుల్లో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పత్తి పంటతోపాటు మిర్చి వివిధ రకాల ఖరీఫ్ పంటలు తీవ్రంగా ఎండిపోయి రైతులను నష్టపోయారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పంటల పరిస్థితిని, కరువు తీవ్రతను, రైతులు ఎదుర్కొంటున్న నష్టాలను రైతులను అడిగి తెలుసుకుంది.వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిని రైతులు పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని బృందం ఆవేదన వ్యక్తం చేసింది. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు పంట నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని పేర్కొంది.ప్రభుత్వాలు తక్షణమే కరువు మండలాలను గుర్తించి, పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎలాంటి జాప్యం లేకుండా న్యాయమైన నష్టపరిహారం అందించాలని సీపీఐ కరువు పరిశీలన బృందం డిమాండ్ చేసింది. అలాగే రైతులకు పంట నష్టపరిహారంతో పాటు రుణ ఉపశమనం, తదుపరి పంట సాగుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కోరింది.రైతుల కష్టాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఐ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని బృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ సిపిఐ సమితి సభ్యులు కే కేశవులు గౌడ్ వి వెంకటయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి విజయ డు ఈ చంద్రమౌళి రైతు సంఘం జిల్లా కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు బి శ్రీనివాసులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి రవీందర్ బండి లక్ష్మీపతి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ పి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి ప్రేమ్ కుమార్ టి మల్లేష్ పి గోపాల్ పరశురాం నరేందర్ రెడ్డి విష్ణు వంకేశ్వరం శ్రీనివాసులు కొత్త రామస్వామి ఎం ఆంజనేయులు శివకృష్ణ పి ధనంజయుడు రైతులు పర్వత్ రెడ్డి కృష్ణయ్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

రూ.1.43 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభం..

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం -- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి స్థలం అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే..





నవంబర్ 4 మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్యమహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో ఎం ఫైనాన్స్ నిధులు రూ.1.43 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు పొందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు.పెద్దవంగర మండల కేంద్రంలో రూ.1.43 కోట్లతో నిర్మించిన ఈ నూతన భవనం ద్వారా మండల పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. నూతన భవనంలో అవసరమైన వైద్య సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ వైద్యులు, సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం విలువైన స్థలాన్ని అందించిన దాతలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని సామాజిక ప్రయోజనం కోసం స్థలాన్ని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని, స్థలదాతల సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. ప్రజా అవసరాల కోసం ముందుకొచ్చి సహకరించిన దాతల సేవాభావాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా ఉండాలని, ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రంగు మురళి, స్థానిక సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, పార్టీ మండల నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కరువుతో పంటలు ఎండిపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలి

మంద పవన్, సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి



సిద్దిపేట నవంబర్ 4 కరువు పరిస్థితులు, సాగునీటి కొరత కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పంట నష్టపరిహారం అందించాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఈ.మంద పవన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం సీపీఐ బెజ్జం కిమండల కార్యదర్శి బోనగిరిరూపేష్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులతో కలిసి బెజ్జంకి మండలంలోని , ముత్తన్నపేట్ స్టేజి వద్ద గల వ్యవసాయ భూమి వరి పొలం లో ఎండిపోయిన వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట పొలాలను సందర్శించి పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి పరిస్థితులను, సాగు కోసం పెట్టిన పెట్టుబడులు, ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ.. రైతులు ఎన్నో ఆశలతో అప్పులు చేసి, కుటుంబ అవసరాలను పక్కనపెట్టి, వ్యవసాయంపై నమ్మకంతో పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. పంట చేతికొచ్చే సమయంలో వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత కారణంగా వరి పంటలు ఎండిపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొన్నారు. ఎకరాల కొద్దీ సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే రైతులు పడుతున్న బాధ వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో పాటు సాగునీటి కోసం చేసిన వ్యయం కూడా రైతులకు భారంగా మారిందని తెలిపారు. పంట దిగుబడి రాకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు తిరిగి వచ్చే పరిస్థితి లేదని, మరోవైపు అప్పుల భారం పెరిగి భవిష్యత్తులో వ్యవసాయం కొనసాగించడమే కష్టంగా మారుతోందని అన్నారు.ఈ పరిస్థితుల్లో పంట నష్టపోయిన రైతులకు కేవలం ఓదార్పు సరిపోదని, వారి నష్టాన్ని కొంతమేర భర్తీ చేసేలా ఆర్థిక సహాయం అందించడం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్వేద, కూరేళ్లతో పాటు నష్టపోయిన అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని కోరారు. పంట పూర్తిగా ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పెట్టుబడులు, తదుపరి పంట సాగు విషయంలో తగిన వెసులుబాటు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు తిరిగి వ్యవసాయం చేసుకునే ధైర్యాన్ని, భరోసాను కల్పించడం ప్రభుత్వ సహాయక చర్యల్లో ప్రధాన ప్రాధాన్యత కావాలని సూచించారు.రైతాంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతు బాగుంటేనే వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతాయని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, కరువు పరిస్థితుల వల్ల రైతులు నష్టపోయినప్పుడు వారిని ఆదుకోవడం సమాజం, ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. మండలంలో పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులందరికీ తక్షణ న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ఎకరాకు రూ.50 వేల పంట నష్టపరిహారం అందించాలని మంద పవన్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి పండగ కల్లూరి బాలమల్లు పరశురాములు సగం తిరుపతి,బోనగిరి శ్రవణ్,సాక్షి మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు రాకేష్ కనగండ్ల చంద్రయ్య కుంభం రాములు బర్ల రాజు చిన్న తిరుపతిరెడ్డి రామచ శేఖర్ కనగండ్ల కనకయ్య రొడ్డ చరణ్ తిరుపతి గొర్ల ఆంజనేయులు

అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం.


సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్నలి



నవంబర్ 4 మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య దంతాలపల్లి పడమటి గూడెం స్టేజి వద్ద జెండావిష్కరణ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలను గ్రామ గ్రామాన నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారత విప్లవోద్యమంలో భూమి, భుక్తి, విముక్తి కోసం ప్రాణాలర్పించిన విప్లవ అమరవీరులకు ఘనంగా జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా దంతాలపల్లి మండలం పడమటి గూడెం స్టేజి వద్ద అమరుడు కామ్రేడ్ జక్కుల ఐలన్న స్తూపంపై పార్టీ జెండాను ఎగురవేసి సంస్మరణ సభ నిర్వహించారు. చిర్ర యాకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల వెంకన్న మాట్లాడుతూ.. అమరవీరులు దోపిడీ, పీడన, కులవివక్షత లేని సమసమాజ నిర్మాణం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప ప్రజల బతుకులు మారడం లేదని, నేటికీ భూమి సమస్య పరిష్కారం కాకపోగా ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలు, కులవివక్షత, స్త్రీ వివక్షత కొనసాగుతున్నాయని విమర్శించారు. అధికారం మారినంత మాత్రాన సమాజం మారదని, దోపిడీ వ్యవస్థ అంతమైనప్పుడే నిజమైన విముక్తి సాధ్యమవుతుందని అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా వారు ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం ప్రజలను సంఘటితం చేసి, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న, . యాకసాయిలు, కొమరయ్య, లింగయ్య, సాయిలు సతీష్, మధు కుమార్ ఆదిరెడ్డి వెంకన్న ప్రశాంతు హరీష్ సంతు కొమరయ్య లింగయ్య ఉప్పలయ్య పరమేష్ ఏక సాయిలు సాయి యాకయ్య సురేష్ వెంకన్న శ్రీశైలం సతీష్ రాజేషు ఏకాంతం అనిల్ తదితరులు పాల్గొన్నారు

మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే "రాజీనామా" చేయాలి

(యస్.పి. మల్లికార్జున సాగర్).



కొల్లాపూర్, నవంబర్ 4,.కొల్లాపూర్ శాసనసభ్యులు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే రాజీనామా చేయాలని బిజెపి పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం లో బుధవారం ఆయన మాట్లాడుతూ దేశం లో ఓట్ల చోరీ ఎక్కడ జరిగిందో నిరూపించకుండానే ఓట్ల చోరీ జరిగిందని రాజకీయ లబ్ధి కొరకు ఆరోపణలు చేస్తున్నారని, దేశం లోని ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ఓటు చోరీ గురించి మీరు చేస్తున్న ఆరోపణలు నిజమే అని నమ్మితే నాది సూటి ప్రశ్న కొల్లాపూర్ లో కొల్లాపూర్ శాసనసభ్యులు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లాపూర్ లో "దొంగతనం" చేసినట్లు నాకు అనిపిస్తుంది దానికి భేషరతుగా "మంత్రి రాజీనామా" చేయాలి అని బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము అని సాయి కృష్ణ గౌడ్ అన్నారు. దొంగతనం జరిగిందా...? లేదా...? అనేది కాంగ్రెస్ పార్టీ నాయకులే మంత్రి జూపల్లి కృష్ణారావు నిరూపించు కోవాలి అని లేని పక్షం లో మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే "రాజీనామా" చేయాలని డిమాండ్ చేస్తున్నానని సాయి కృష్ణ గౌడ్ అన్నారు.ఆరోపణలు చేయడం సులభం ఆధారాలతో నిరూపించడం ముఖ్యం అని ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణలు అసత్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఓట్ల చోరీ ఎక్కడ జరిగిందో..? ఎలా జరిగిందో...? నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడే వారు ప్రజల తీర్పును గౌరవించాలి, ఓటమి వచ్చినప్పుడల్లా వ్యవస్థను ప్రశ్నించడం కాదు! ఆధారాలు చూపించండి అని ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారాలతో ఆందోళనలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులను తమటం సాయి కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు.

జర్నలిస్టు కుటుంబానికి అండగా టి డబ్ల్యు జేఫ..

మానవత్వానికి మారుపేరుగా నిలిచిన జర్నలిస్టుల ఐక్యత..

మాతృమూర్తి మృతి పట్ల పరామర్శించి బియ్యం అందజేత!



నవంబర్ 4 మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య కురవి మండలం జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా, ఆపదలో ఉన్న జర్నలిస్టు కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ (టి డబ్ల్యూ జేఏ). తోటి జర్నలిస్టు కుటుంబంలో విషాదం చోటుచేసుకున్న సమయంలో అండగా నిలిచి, తమది కేవలం సంఘం మాత్రమే కాదు.. ఒక కుటుంబమని నిరూపించింది.టి డబ్ల్యూ జేఏ జిల్లా ఉపాధ్యక్షులు రాగం రవి మాతృమూర్తి రాగం లక్ష్మమ్మ మృతి పట్ల సంఘం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రవి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాతృమూర్తి మూడవ రోజు కార్యక్రమం నిర్వహణకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని రవి కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఏ జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర కమిటీ నాయకులు ఊకె సురేష్, అంగడి నర్సయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ మహేందర్, జిల్లా కమిటీ నాయకులు జిల్లా కార్యదర్శి బోడ శ్రీను, జిల్లా నాయకులు బానోత్ మోహన్ నాయక్, జిల్లా లీగల్ అడ్వైజర్ భూక్యా మోహన్, సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ తేజావత్ శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు శాంతి కుమార్‌తో పాటు టిడబ్ల్యూజేఏ కుటుంబ సభ్యులు, జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

నర్సింహులపేట ఎంపీడీఓ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం

10:30 దాటినా రాని ఎంపీడీఓ , సూపరింటెండెంట్

కార్యాలయం ముందు పడిగాపులు కాస్తున్న ప్రజలు – పట్టించుకోని అధికార యంత్రాంగం

ఎంపీడీఓ కార్యాలయానికి ఆలస్యంగా అధికారులు



నవంబర్ 4 మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్యనర్సింహులపేట, మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఉదయం 10:30 గంటలు దాటినా ఎంపీడీఓ మరియు సూపరింటెండెంట్ అధికారులు కార్యాలయానికి రాలేదు.దీంతో వివిధ పనులపై వచ్చిన ప్రజలు కార్యాలయం ముందు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల వేళలు పాటించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పల్లె ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు, వృద్ధులు అధికారుల కోసం ఎదురుచూడటం సర్వసాధారణంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పథకాలు, పనులు ఆలస్యమవుతున్నాయని వాపోతున్నారు.సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

చదువుకు శ్రీరామ్ ఫైనాన్స్ అండ

67 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు – ప్రతిభావంతుల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా



నవంబర్ 4 మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య పేదరికం ప్రతిభకు అడ్డు కాకూడదనే లక్ష్యంతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ విద్యార్థులకు అండగా నిలిచింది.సామాజిక బాధ్యతలో భాగంగా పట్టణానికి చెందిన 67 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.4,000 నుంచి రూ.4,500 వరకు స్కాలర్‌షిప్‌లు అందించి ప్రోత్సహించింది.హౌసింగ్ బోర్డు రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ పిరమళ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జేసీబీ అధ్యక్షుడు గార్లపాటి మహిపాల్ రెడ్డి, మారుతి సుజుకి మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే తమ ఉద్దేశమని, వచ్చే ఏడాది మరింత మందికి స్కాలర్‌షిప్‌లు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హాల్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, బిజినెస్ మేనేజర్ మెరుగు భీమ్ రాజ్ తో పాటు సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ రవిశంకర్ కు నివాళులర్పించిన డాక్టర్ పగిడాల శ్రీనివాసులు...

(యస్.పి. మల్లికార్జున సాగర్).



కొల్లాపూర్, నవంబర్ 4 ,.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము పెద్ద కొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామ నివాసి జర్నలిస్ట్ కర్నాటి రవిశంకర్ గౌడ్ కు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాసులు నివాళులు అర్పించారు. ఇటీవల మృతి చెందిన జర్నలిస్ట్ రవి శంకర్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమాలు బుధవారం రోజు కల్వకోలు గ్రామం లో జరిగినవి. ఇట్టి కార్యక్రమానికి డాక్టర్ పగిడాల శ్రీనివాసులు హాజరై దివంగత జర్నలిస్టు రవి శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .అలాగే ఎద్దకొత్తపల్లి మండలం మారేడుమన్ దిన్నె గ్రామము లో విద్యుత్ మోటార్ ఆన్ చేయడానికి వెళ్లి ఇటీవల మృతి చెందిన పెబ్బేటి కేశవులు (25) దశదినకర్మ కార్యక్రమం లో కూడా డాక్టర్ పగిడాల శ్రీనివాసులు పాల్గొని కేశవులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. .కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాసులు వెంట జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, గడ్డి గోపుల ఎల్లయ్య , గడ్డి గోపుల శివప్రసాద్ , కొమ్ము ఆంజనేయులు, దర్గేష్ సత్యనారాయణ ఉరి హరికృష్ణ తదితరులు పాల్గొని దివంగత జర్నలిస్టు రవిశంకర్ గౌడ్ కు, పెబ్బేటి కేశవులకు నివాళులు అర్పించారు.

పాముకాటుతో వ్యక్తి మృతి



లక్సెట్టిపేట,,నవంబర్ 5: లక్షెట్టిపేట మండలం బలరావుపేట గ్రామానికి చెందిన మండే పోచయ్య (46) పాముకాటుతో మృతి చెందాడు. గురువారం ఉదయం తన పొలంలో పనులు చేసేందుకు వెళ్లిన పోచయ్యను పాము కాటు వేసింది. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పోచయ్య మృతి చెందాడు. మృతుడికి భార్య కళావతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



వేములవాడనవంబర్ 05వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు.

అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలి

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా ప్రతి పనికి సంబంధించి కూలీల సంఖ్య పెంచాలని, పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఆర్ అండ్ బీ అధికారులు అభివృద్ధి పనులను పరిశీలిస్తూ.. వేగంగా పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. రాజన్న ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి.. మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి, ఆర్ డిఓ కెవెస్ బి కుమారి, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లానాయక్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఆర్ అండ్ బి డీఈ శాంతయ్య, తహసీల్దార్ జయంత్, తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో వానర సైన్యం స్వైరవిహారం..

గడప దాటాలంటేనే జంకుతున్న మహిళలు..



?టేక్మాల్, నవంబర్ 05...మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద తీవ్రరూపం దాల్చింది. నిత్యం గుంపులు గుంపులుగా వీధులపైకి, నివాస గృహాలపైకి చేరుతున్న వానరాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ముఖ్యంగా పురుషులు పనులకు వెళ్లిన సమయంలో ఇళ్ల వద్ద ఒంటరిగా ఉండే మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.?ఇంటి ఆవరణలో పనులు చేసుకోవాలన్నా, గడప దాటి బయటకు రావాలన్నా ప్రజలు భయంతో వణికిపోతున్నారు. వంటింట్లోకి చొరబడి నిత్యావసర సరుకులను ఎత్తుకెళ్లడం, కనిపించిన వస్తువులను చిందరవందర చేస్తూ ధ్వంసం చేయడం నిత్యకృత్యంగా మారింది. చేతిలో కర్ర లేకుండా పెరట్లోకి కూడా వెళ్లలేని దుస్థితి నెలకొందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల దాడిలో ఎప్పుడు ఎవరికి గాయాలవుతాయోనన్న భయం గ్రామంలో వెంటాడుతోంది.?గ్రామంలో పరిస్థితి ఇంత దారుణంగా తయారైనా సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం, అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాలతో కోతులను బంధించాలని, ఈ తీవ్ర సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి మహిళలు, చిన్నపిల్లల భద్రతకు భరోసా కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

రైతులకు రహదారి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్సీకి వినతి



చింతలమానేపల్లి,: నవంబర్ 5 చింతలమానేపల్లి మండలం డబ్బా, ధరంపల్లి, బారేగూడ గ్రామాల రైతులకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్‌కు వినతిపత్రం అందజేశారు. బారేగూడ సమీపంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల నుంచి అటవీ శివారు వరకు రెండు కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఏళ్లుగా రహదారి లేక పంట పొలాలకు వెళ్లేందుకు, ఎరువులు తీసుకెళ్లేందుకు, పండించిన పంటను ఇంటికి చేర్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. పశువులు, ఎడ్లబండ్ల రాకపోకలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లేండుగురే శ్యాంరావు, ఎస్ఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్, మాలి సంఘం నాయకులు గుర్లే ఇస్తారు, శంకర్, మోర్లే పోచయ్య, బోర్లే సుధాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ సేవలు అభినందనీయం

ఉచిత వైద్య శిబిరం ముగింపు సభలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్



ఆసిఫాబాద్ నవంబర్ 05:కాగజ్‌నగర్ మండలంలో ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్, భారతీయ రైల్వే సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచంలోనే తొలి హాస్పిటల్ రైలు "లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్" ఉచిత వైద్య శిబిరం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తెలిపారు.గురువారం కాగజ్‌నగర్‌లో జరిగిన శిబిరం ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు శస్త్రచికిత్సలు, కంటి పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య సేవలు, ప్లాస్టిక్ సర్జరీలు అందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఇంపాక్ట్ ఇండియా ప్రతినిధులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, రైల్వే అధికారుల సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని, శిబిరం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ, రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలపై దాడికి క్రైస్తవ సంఘాల ఖండన

దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



ఆసిఫాబాద్ నవంబర్ 05:ఆసిఫాబాద్ జిల్లా హైదరాబాద్‌లో సువార్త పత్రికలు పంచుతున్న ఇద్దరు యువతులను ఓ వ్యక్తి దుర్భాషలాడి, దాడి చేశాడన్న ఆరోపణలను ఖండిస్తూ క్రైస్తవ సంఘాలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన తెలిపాయి.దళిత క్రైస్తవుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పొన్నాల నారాయణ మాట్లాడుతూ, ఎవరి విశ్వాసాలు ఎలా ఉన్నా వాటిని వ్యక్తపరిచే హక్కును గౌరవించాలన్నారు. బహిరంగ ప్రదేశంలో మహిళలను దూషించడం, భయపెట్టడం, దాడి చేయడం ఏ కారణంతోనూ సమర్థనీయం కాదన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసులను కోరారు.విశ్వాస భేదాలున్నా పరస్పర గౌరవం, శాంతి, చట్టబద్ధతను కాపాడాలని పాస్టర్లు ప్రిన్స్ సుప్రీమ్, తిమోతి, నిరీక్షణ్, జాన్ పాల్, రాజశేఖర్, మల్లయ్య, మురళి, జయరాజ్ సహా పలువురు క్రైస్తవులు ఘటనను ఏకకంఠంతో ఖండించారు.

హక్కుల కోసం ఐక్యమైన జైపూర్ జర్నలిస్టులు

జేఏసీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యత



జైపూర్,నవంబర్ 5: జిల్లా జైపూర్ మండలంలోని జర్నలిస్టులంతా తమ హక్కుల సాధన కోసం ఐక్యమై ముందుకు సాగాలని జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నీ రూపొందించి ముందడుగు వేశారు.జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం మండలంలోని జర్నలిస్టులంతా కలిసి జేఏసీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జైపూర్ జేఏసీ నూతన కార్యవర్గం

జైపూర్ జర్నలిస్ట్ జేఏసీ చైర్మన్ గా దుస్స భూమన్న,వైస్ చైర్మన్లు గా గోదారి కరుణాకర్,సోదరి దుర్గాప్రసాద్ లను,కో-కన్వీనర్లు గా పళ్ళ రాజశేఖర్,తాళ్లపల్లి రమేష్ గౌడ్,ఎలకటూరి నరేష్ లను,ప్రధాన కార్యదర్శిగా వేముల శ్రావణ్ కుమార్ ను,కోశాధికారిగా గురునాథం బాలరాజ్ గౌడ్ ను,సలహాదారులుగా ఆవిడపు వెంకటేష్,అరిగెల రవీందర్ గౌడ్,సుంకరి శ్యామ్ కుమార్ లను,కో-ఆర్డినేటర్లుగా మార్క శేఖర్,మోతె సాయిబాబా,కటుకూరి తిరుపతి,మంతెన సతీష్,గంగాధరి రాజన్న,నేరెళ్ల నరేష్ గౌడ్,గాజుల సదానందం,పులి మదినేష్,ఎండి నిజాముద్దీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే రేగుంట వెంకటేష్,తోడుపునూరి కృష్ణమూర్తి,రామటెంకి భీమరాజ్,కుమ్మరి మల్లేష్,దుస్సా వివేక్ సాయి,కుర్ర శేఖర్,రామగిరి రాము,ఎండి నజీర్,సోదరి శ్రీనివాస్ లు కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.ఈ సందర్భంగా జైపూర్ ప్రాంతంలోని జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యలపై చర్చగోష్టి నిర్వహించారు.

జేఏసీ భవిష్యత్ కార్యాచరణ

ప్రధానంగా జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు,ఇళ్ల కేటాయింపు,ప్రెస్ భవనం వంటి అంశాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలలో రావాల్సిన హక్కులను పొందే విధంగా చర్యలు తీసుకోవాలని,జర్నలిస్టుల సంక్షేమం కోసం,హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.ఇందుకోసం ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులను సమిష్టిగా కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం,పరిష్కారం కోసం ఐక్యమత్యంతో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణతో ప్రయత్నించాలని జేఏసీ నూతన కార్యవర్గం నిర్ణయం తీసుకున్నారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఖైరిగూడ ఉపరితల గని

సింగరేణి బెల్లంపల్లి ఏరియాకు 5 స్టార్ రేటింగ్ అవార్డు



రెబ్బెన, నవంబర్ 5 ,సింగరేణి కాలరీస్ కంపెనీకి చెందిన బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఉపరితల గని జాతీయ స్థాయిలో 5 స్టార్ రేటింగ్ అవార్డు సాధించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ గనుల పనితీరు, భద్రతా చర్యలు, నిర్వహణ, సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ, కార్మిక సంక్షేమం తదితర 84 అంశాల ఆధారంగా రేటింగ్ కేటాయిస్తుంది. మొత్తం 100 మార్కులకు గాను 91కు పైగా సాధించిన గనులకు 5 స్టార్ రేటింగ్ అందజేస్తారు. ఈ సందర్భంగా గురువారం గని యాజమాన్యానికి అవార్డు ప్రదానం చేశారు. ఈ విజయంపై బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రమేష్ హర్షం వ్యక్తం చేస్తూ, ఖైరిగూడ గనికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఏరియాకు గర్వకారణమన్నారు. ఇందుకు కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, కార్మికులను అభినందించారు. భవిష్యత్తులోనూ ఉత్పత్తి, భద్రత, పర్యావరణ పరిరక్షణలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఖైరిగూడ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. నరేందర్, పిట్ సెక్రటరీ మారం శ్రీనివాస్, ఎస్ఓ టు జీఎం ఇ. స్వామిరాజు, ఏరియా ఇంజనీర్ బి. వీరన్న, ప్రాజెక్ట్ మేనేజర్ జె. శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మరో 10 మండలాలనూ కరువు జాబితాలో చేర్చాలి

సీపీఎం జిల్లా ఇన్‌చార్జి భూపాల్ డిమాండ్



ఆసిఫాబాద్ నవంబర్ 05:ఆసిఫాబాద్ జిల్లాలోని 15 మండలాల్లో కేవలం 5 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడం సరికాదని, మిగతా 10 మండలాలనూ చేర్చి ప్రజలను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా ఇన్‌చార్జి భూపాల్ డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు.నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని, క్వింటాల్ బియ్యం ధర రూ.10 వేలు దాటిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు వస్తుందన్న అంచనాలతో వ్యాపారులు ముందే సరుకును గోదాముల్లో నిల్వ చేసి, కృత్రిమ కొరత సృష్టిస్తూ పేదలను దోచుకుంటున్నారని విమర్శించారు. సివిల్ సప్లై శాఖ వెంటనే చొరవ తీసుకోవాలని, చౌకధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరారు.ఆదివాసీ మండలాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. సిర్పూర్ పేపర్ మిల్ కార్మికులతో పాటు ఇతర రంగాల కార్మికులకు వేతనాలు సకాలంలో అందడం లేదని, కనీస వేతనాలు అమలు కావడం లేదని తెలిపారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, యువతకు ఉపాధి కల్పించేందుకు అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు.సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో దశలవారీగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రాజేందర్, టీకానంద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఖాకీల కారుణ్యం

ఫిట్స్‌తో రోడ్డుపై కుప్పకూలిన వ్యక్తికి క్షణాల్లో అండగా నిలిచిన


వేములవాడ పోలీసులుపోలీసులకు స్థానికుల అభినందనలు



వేములవాడ నవంబర్ 05వేములవాడ పోలీసులు ఖాకీలు కారుణ్యం కల్పించారు.వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్ సమీపంలో గురువారం సాయంత్రం శివ అనే వ్యక్తి అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో రోడ్డుపై కుప్పకూలిపోయాడు.ఈ ఘటనను గమనించిన విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్లు సల్మాన్, షకీల్, పంతులు నాయక్, నరేందర్, సతీష్ కుమార్, రాజ్‌కుమార్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బాధితుడి వద్దకు చేరుకొని అత్యవసర పరిస్థితిని గుర్తించిన పోలీసులు బాధితుడికి తక్షణ సాయం అందిస్తూ ప్రథమ చికిత్స చేశారు,చేతులు, కాళ్లు రుద్దుతూ అతడికి సహాయం చేయడంతో కొద్దిసేపటికి స్పృహలోకి వచ్చాడు. మానవతా దృక్పథంతో స్పందించి ఓ నిండు ప్రాణానికి అండగా నిలిచిన పోలీసుల తీరుపై స్థానికులు అభినందించారు.

లక్షణాలు ఎలా ఉంటాయి.. ఏం చేయాలి..?

రాత్రి నిద్రపోయే ముందు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఉదయం నిద్రలేచేసరికి మాట తడబడడం, శరీరంలోని ఒకవైపు బలహీనత, చూపు మసకబారడం వంటి లక్షణాలతో కనిపిస్తారు. ఇవి నిద్రలో ఉన్నప్పుడే పక్షవాతం (స్ట్రోక్) వచ్చిందనడానికి సంకేతాలు అవుతాయి. దీన్నే వేక్-అప్ స్ట్రోక్ అంటారు. మెదడులోని కొంత భాగానికి రక్తప్రసరణ నిలిచిపోవడం వల్ల స్ట్రోక్ వస్తుంది.



లక్షణాలు ఎలా ఉంటాయి.. ఏం చేయాలి..? రాత్రి నిద్రపోయే ముందు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఉదయం నిద్రలేచేసరికి మాట తడబడడం, శరీరంలోని ఒకవైపు బలహీనత, చూపు మసకబారడం వంటి లక్షణాలతో కనిపిస్తారు. ఇవి నిద్రలో ఉన్నప్పుడే పక్షవాతం (స్ట్రోక్) వచ్చిందనడానికి సంకేతాలు అవుతాయి. దీన్నే వేక్-అప్ స్ట్రోక్ అంటారు. మెదడులోని కొంత భాగానికి రక్తప్రసరణ నిలిచిపోవడం వల్ల స్ట్రోక్ వస్తుంది. రక్తనాళంలో రక్తం గడ్డకట్టి అడ్డంకి ఏర్పడితే ఇస్కీమిక్ స్ట్రోక్ అని, రక్తనాళం చిట్లి మెదడులో రక్తస్రావం జరిగితే మరో రకమైన స్ట్రోక్ అని అంటారు. నిద్రలో లక్షణాలు గుర్తించలేకపోవడంతో మెలకువ వచ్చిన తర్వాతే సమస్య బయటపడుతుంది. చివరిసారిగా ఎలాంటి లక్షణాలు లేకుండా ఆరోగ్యంగా ఉన్న సమయాన్ని లాస్ట్ నోన్ వెల్ టైమ్ అంటారు. స్ట్రోక్ వచ్చిన సమయం తెలియకపోయినా మెదడు స్కానింగ్, వైద్య పరీక్షల ఆధారంగా చికిత్స సాధ్యమో లేదో వైద్యులు నిర్ణయిస్తారు.

లక్షణాలను ఎలా గుర్తించాలి..?

స్ట్రోక్ లక్షణాలను గుర్తించేందుకు బీఫాస్ట్ పద్ధతి ఉపయోగపడుతుంది. ఇందులో బ్యాలెన్స్ అంటే అకస్మాత్తుగా శరీర సమతుల్యత కోల్పోవడం, తల తిరగడం లేదా నడవలేకపోవడం, ఐస్ అంటే చూపు మసకబారడం, రెండుగా కనిపించడం లేదా చూపు కోల్పోవడం ఫేస్ అంటే నవ్వినప్పుడు ముఖం ఒకవైపు వాలిపోవడం, ఆర్మ్ అంటే ఒక చేయి బలహీనంగా మారడం, స్పీచ్ అంటే మాట తడబడడం లేదా మాట్లాడిన మాటలు అర్థం కాకపోవడం. టైమ్ అంటే ఈ లక్షణాల్లో ఏ ఒక్కటి కనిపించినా వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందడం. అకస్మాత్తుగా తిమ్మిరి, గందరగోళం, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు

చలికాలంలో వ్యాయామం చేసే ముందు ఏ ఆహారం అయితే ఉత్తమం.. నిపుణులు ఏం సూచిస్తున్నారు..?

చలికాలంలో ఉదయం నిద్రలేచి వ్యాయామశాలకు వెళ్లడం కొంత కష్టంగా అనిపిస్తుంది. వ్యాయామానికి ముందు త్వరగా శక్తి రావాలనే ఉద్దేశంతో కొందరు కెఫీన్ కలిగిన పానీయాలు తీసుకుంటే, మరికొందరు సహజమైన పానీయాలను ఎంచుకుంటారు. అయితే వ్యాయామానికి సిద్ధం కావడానికి ఉత్ప్రేరకాలు కలిగిన ప్రత్యేక పానీయాలు తప్పనిసరి కాదు.



అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం స్ట్రోక్ ముప్పును పెంచుతాయి. గుండె స్పందన క్రమం తప్పే ఎట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల రక్తం గడ్డకట్టే ప్రమాదం ఉంటుంది. నిద్రలో శ్వాస పదేపదే ఆగిపోయే స్లీప్ అప్నియా కూడా గుండె, రక్తనాళాల సమస్యలతో సంబంధం కలిగి ఉంటుంది. ఉదయం వేళ రక్తపోటు సహజంగా పెరగడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం కూడా కొందరిలో ప్రమాదాన్ని పెంచుతాయి. పరిస్థితిని బట్టి రక్తం గడ్డలను కరిగించే థ్రాంబోలిసిస్ మందులు లేదా ప్రత్యేక గొట్టం ద్వారా గడ్డను తొలగించే మెకానికల్ థ్రాంబెక్టమీ చికిత్స అందించవచ్చు. ప్రత్యేక మెదడు స్కానింగ్ పరీక్షల ఆధారంగా వేక్-అప్ స్ట్రోక్ బాధితుల్లో కొందరికి కూడా ఈ చికిత్సలు అందించే అవకాశం ఉంటుంది. కోలుకునేందుకు ఫిజియోథెరపీ, మాటకు సంబంధించిన చికిత్స, పునరావాస చికిత్సలు ఉపయోగపడతాయి.

ఏ వయస్సు వారికి వస్తుంది..

స్ట్రోక్ వృద్ధులకు మాత్రమే వస్తుందనుకోవడం పొరపాటు. ఏ వయసు వారికైనా వస్తుంది. ప్రతి స్ట్రోక్‌లోనూ పక్షవాతం రావాల్సిన అవసరం లేదు. కొందరిలో మాట, చూపు, నడక లేదా ఆలోచనా సామర్థ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ముప్పును తగ్గించుకోవడానికి రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ధూమపానానికి దూరంగా ఉండడం, క్రమబద్ధమైన నిద్ర అలవాట్లు పాటించడం అవసరం. విపరీతమైన గురక, నిద్రలో శ్వాస ఆగిపోవడం వంటి లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి. నిద్రలేచినప్పుడు మాట, చూపు, కదలికలు లేదా శరీర సమతుల్యతలో అకస్మాత్తుగా మార్పు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం పొందాలి. సకాలంలో చికిత్స అందించడం వల్ల మెదడుకు జరిగే నష్టాన్ని తగ్గించి కోలుకునే అవకాశాలను మెరుగుపరచవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

నిపుణులు ఏం సూచిస్తున్నారు..?ఖీశీశీఎ। చలికాలంలో ఉదయం నిద్రలేచి వ్యాయామశాలకు వెళ్లడం కొంత కష్టంగా అనిపిస్తుంది. వ్యాయామానికి ముందు త్వరగా శక్తి రావాలనే ఉద్దేశంతో కొందరు కెఫీన్ కలిగిన పానీయాలు తీసుకుంటే, మరికొందరు సహజమైన పానీయాలను ఎంచుకుంటారు. అయితే వ్యాయామానికి సిద్ధం కావడానికి ఉత్ప్రేరకాలు కలిగిన ప్రత్యేక పానీయాలు తప్పనిసరి కాదు. అరటిపండు, పాలు, కొబ్బరినీళ్లు, పండ్ల రసం, ఓట్స్‌తో తయారుచేసిన పానీయాలు శరీరానికి ద్రవాలతోపాటు అవసరమైన పోషకాలను అందిస్తాయి. అయినప్పటికీ, ఏ సహజ పానీయం తాగినా వెంటనే శక్తి వస్తుందని చెప్పలేం. తగినంత నిద్ర, సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం కూడా అంతే ముఖ్యం. చలికాలంలో వ్యాయామానికి ముందు తీసుకోదగిన ఏడు సహజ పానీయాల గురించి పోషకాహార నిపుణులు వివరించారు.

గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, అరటి పండు స్మూతీ..

చలికాలంలో చల్లని నీరు తాగడం ఇష్టం లేనివారికి నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీరు మంచి ఎంపిక. వ్యాయామ సమయంలో శరీర పనితీరు సక్రమంగా ఉండేందుకు తగినంత నీరు అవసరం. నిమ్మరసం నీటికి రుచిని అందిస్తుంది. వ్యాయామానికి 15 నుంచి 30 నిమిషాల ముందు తీసుకోవచ్చు. అలాగే శారీరక శ్రమ సమయంలో శరీరానికి అవసరమైన శక్తిని అందించే ముఖ్యమైన పోషకం పిండి పదార్థాలు. అరటిపండులో ఇవి సమృద్ధిగా ఉంటాయి. కొన్ని గంటలుగా ఆహారం తీసుకోకపోయినా, ఎక్కువ శ్రమతో కూడిన వ్యాయామం చేయబోతున్నా అరటిపండు స్మూతీ ఉపయోగపడుతుంది. ఒక పండిన అరటిపండును 200 నుంచి 250 మిల్లీలీటర్ల పాలతో కలిపి మిక్సీలో వేసి తయారుచేసుకోవచ్చు. అవసరమైతే కొద్దిగా నీరు కలుపుకోవచ్చు. అదనంగా చక్కెర లేదా పాకం వేయాల్సిన అవసరం లేదు. పూర్తిస్థాయి స్మూతీ తాగిన తర్వాత వ్యాయామానికి 60 నుంచి 90 నిమిషాల సమయం ఇవ్వడం మంచిది.

కొబ్బరి నీళ్లు, బీట్‌రూట్ రసం..

కొబ్బరినీళ్లలో నీటితోపాటు పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. వ్యాయామానికి ముందు తేలికపాటి రుచితో కూడిన పానీయం కావాలనుకునేవారికి ఇది ఒక ఎంపిక. కొంతమేర పిండి పదార్థాలను కూడా అందిస్తుంది. చక్కెర కలపని కొబ్బరినీళ్లను చిన్న గ్లాసు తీసుకోవచ్చు. వ్యాయామానికి 30 నుంచి 60 నిమిషాల ముందు తాగవచ్చు. ఉదయం వ్యాయామం చేసేవారు కడుపు నిండుగా ఉండే పానీయం కోరుకుంటే ఓట్స్ స్మూతీని ఎంచుకోవచ్చు. 20 నుంచి 30 గ్రాముల ఓట్స్‌ను 200 నుంచి 250 మిల్లీలీటర్ల పాలతో కలిపి మిక్సీలో వేసుకోవాలి. అదనపు రుచి, పిండి పదార్థాల కోసం సగం అరటిపండు కూడా కలుపుకోవచ్చు. వ్యాయామానికి 60 నుంచి 120 నిమిషాల ముందు దీన్ని తీసుకోవచ్చు. బీట్‌రూట్‌లో సహజంగా ఉండే నైట్రేట్ల కారణంగా క్రీడాకారుల ఆహారంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. శరీరంలో ఈ నైట్రేట్లు నైట్రిక్ ఆక్సైడ్‌గా మారతాయి. ఇది రక్తనాళాల పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది. ఒక చిన్న బీట్‌రూట్‌ను శుభ్రంగా కడిగి నీటితో కలిపి రసం తయారుచేసుకోవచ్చు. రుచి కోసం కొద్దిగా నిమ్మరసం కలపవచ్చు. దీన్ని వ్యాయామానికి 2 గంటల ముందు తీసుకోవాలి.

నారింజ రసం..

నారింజ రసంలో పిండి పదార్థాలు, నీరు ఉంటాయి. వ్యాయామానికి ముందు తాగేందుకు వీలుగా అర గ్లాసు నారింజ రసానికి సమాన పరిమాణంలో నీరు కలుపుకోవచ్చు. ఎక్కువసేపు ఆహారం తీసుకోకుండా ఉన్నప్పుడు లేదా ఎక్కువ సమయం వ్యాయామం చేయబోతున్నప్పుడు ఇది కొంత శక్తిని అందిస్తుంది. వ్యాయామానికి 30 నుంచి 60 నిమిషాల ముందు తాగవచ్చు. అలాగే చలికాలంలో వ్యాయామానికి వెళ్లే ముందు గోరువెచ్చని పాలు తాగడం కొందరికి సౌకర్యంగా ఉంటుంది. పాలతోపాటు చిన్న అరటిపండు తీసుకుంటే ప్రొటీన్, ద్రవాలు, పిండి పదార్థాలు అందుతాయి. ఉదయం నిద్రలేచిన వెంటనే వ్యాయామం చేసేవారికి ఇది తేలికపాటి ఆహారంగా ఉపయోగపడుతుంది.

ఏది తీసుకోవాలి..

ఏ పానీయం తీసుకోవాలనేది చేయబోయే వ్యాయామంపై ఆధారపడి ఉంటుంది. తక్కువ సమయం పాటు సాధారణ వ్యాయామం చేసేవారికి, అంతకుముందు సరైన ఆహారం తీసుకుని ఉంటే నీరు సరిపోతుంది. కొన్ని గంటలుగా ఆహారం తీసుకోకుండా కండరాల బలానికి సంబంధించిన వ్యాయామాలు చేసేవారు అరటిపండు లేదా కొద్దిపాటి అరటిపండు స్మూతీ తీసుకోవచ్చు. ఎక్కువసేపు వ్యాయామం చేసేవారికి అవసరాన్ని బట్టి పిండి పదార్థాలు కలిగిన పానీయం ఉపయోగపడుతుంది. వేడిగా ఉండే పానీయాలను ఇష్టపడేవారు నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీరు లేదా కొద్దిపాటి పాలు తీసుకోవచ్చు. ఎక్కువగా చెమట పట్టే తీవ్రమైన వ్యాయామాల సమయంలో శరీరానికి అవసరమైన ద్రవాలు, ఎలక్ట్రోలైట్లపై దృష్టి పెట్టాలి. ప్రతి సహజ పానీయంలోనూ తగినంత సోడియం ఉంటుందని భావించకూడదు. అయితే ఏ పానీయం తీసుకోవాలనేది ఎవరికి వారు నిర్ణయించుకోవాలి. వ్యక్తిగత అభిరుచులు, శరీర స్థితి, వాతావరణ పరిస్థితులు, చేసే వ్యాయామం, ఉన్న ఆరోగ్య సమస్యలు వంటి అన్ని అంశాలను బేరీజు వేసుకుని అప్పుడు నిర్ణయం తీసుకోవాలి. అవసరం అయితే నిపుణుల సలహా పాటించాలి.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీకి 'ఇందిరమ్మ ఇళ్లు మహాత్మా జ్యోతిరావు పూలే కాలనీ'గా నామకరణం

రేపు మంత్రుల చేతుల మీదుగా 560 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ

పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమీక్ష







ప్రజా తెలుగు శక్తి: నవంబర్: 5:మిర్యాలగూడ మిర్యాలగూడ మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామం సమీపంలో నూతనంగా నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను రేపు రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న నేపథ్యంలో, కార్యక్రమ ఏర్పాట్లపై మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, వెంకటాద్రిపాలెం సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీకి ఇందిరమ్మ ఇళ్లు మహాత్మా జ్యోతిరావు పూలే కాలనీగా నామకరణం చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అనంతరం రేపు జరగనున్న 560 ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు, ముఖ్యంగా ఇళ్లను పొందనున్న లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాలనీలో అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర సదుపాయాలను పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో రమణారెడ్డి, ఇన్‌చార్జి డీఎస్పీ రవి, మున్సిపల్ కమిషనర్ శ్రీజారెడ్డితో పాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్,విజయవాడ ఇంటర్‌సిటీ12796

ఎక్స్‌ప్రెస్ రైలును మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలపాలి.

జాజుల లింగం గౌడ్ బీసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్



ప్రజా తెలుగు శక్తి: నవంబర్: 5 మిర్యాలగూడ విజయవాడ,లింగంపల్లి ఇంటర్‌సిటీ 12795 ఎక్స్‌ప్రెస్ రైలుకు మిర్యాలగూడలో హాల్టింగ్ కల్పించాలని హైదరాబాద్ రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాత్సవ కార్యాలయంలో విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో విధులు నిర్వహించే ఉద్యోగులు,ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ప్రారంభించిన సికింద్రాబాద్,విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలపకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఆపే విధంగా చూడాలని కోరుతూ, ఈరోజు హైదరాబాదులోనే రైలు నిలయం సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ . సంజయ్ కుమార్ వాత్సవ కార్యాలయంలో విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణం వాణిజ్య, వ్యాపార రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతం నుంచి ప్రతిరోజూ అనేకమంది వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్య ప్రయాణికులు వివిధ పనుల నిమిత్తం గుంటూరు, విజయవాడ నగరాలకు రాకపోకలు సాగిస్తున్నారు.అదే విధంగా విజయవాడ నుంచి ప్రారంభమయ్యే లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును కూడా మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలిపితే ఈ ప్రాంత ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.కావున ప్రయాణికుల అవసరాలు, మిర్యాలగూడ ప్రాంత అభివృద్ధి, వాణిజ్య ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని సికింద్రాబాద్,విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌తో పాటు విజయవాడ,లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించే విధంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం.యాదవ ఇంటర్‌సిటీ 12796 ఎక్స్‌ప్రెస్ రైలును మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలపాలి.



విజయవాడలింగంపల్లి ఇంటర్‌సిటీ 12795 ఎక్స్‌ప్రెస్ రైలుకు మిర్యాలగూడలో హాల్టింగ్ కల్పించాలని

హైదరాబాద్ రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ కార్యాలయంలో విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో విధులు నిర్వహించే ఉద్యోగులు,ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ప్రారంభించిన సికింద్రాబాద్విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలపకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఆపే విధంగా చూడాలని కోరుతూ ఈరోజు హైదరాబాదులోనే రైలు నిలయం సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ . శ్రీ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ కార్యాలయంలో విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం వాణిజ్య, వ్యాపార రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతం నుంచి ప్రతిరోజూ అనేకమంది వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్య ప్రయాణికులు వివిధ పనుల నిమిత్తం గుంటూరు, విజయవాడ నగరాలకు రాకపోకలు సాగిస్తున్నారు.అదే విధంగా విజయవాడ నుంచి ప్రారంభమయ్యే లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును కూడా మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలిపితే ఈ ప్రాంత ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.కావున ప్రయాణికుల అవసరాలు, మిర్యాలగూడ ప్రాంత అభివృద్ధి, వాణిజ్య ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని సికింద్రాబాద్విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌తో పాటు విజయవాడలింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించే విధంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

దీపావళికి ముందే సామాన్యులకు బ్యాడ్ న్యూస్

పెరిగిన వెన్న, నెయ్యి ధరలు తక్షణమే అమల్లోకి

దీపావళి వేళ సామాన్యులకు షాక్ తగిలింది. ఈ ఏడాదిలో ఇప్పటికే పాల ధరలను పెంచి అమూల్ సంస్థ.. తాజాగా వెన్న, నెయ్యి ధరలను కూడా పెంచుతున్నట్లు ప్రకటించింది. తక్షణమే ఈ ధరలను అమల్లోకి తెస్తున్నట్లు వెల్లడించింది. దీపావళికి ముందే ధరలను పెంచడం గమనార్హం. దీపావళికి ముందే దేశంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలకు షాక్ తగిలింది. ప్రముఖ డెయిరీ ఉత్పత్తుల సంస్థ నెయ్యి, వెన్న ధరలను పెంచింది. దేశవ్యాప్తంగా కొత్త ధరలను ఇప్పటినుంచే అమల్లోకి తీసుకొచ్చింది. అన్నీ రిటైల్ అవుట్‌లెట్లతో పాటు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లలో కొత్త ధరలను తక్షణమే అప్డేట్ చేశారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఇప్పటికే ఉత్పత్తి లేబుళ్లను అప్డేట్ చేశారు. దీపావళి సందర్భంగా స్వీట్ల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ ఉంటారు. స్వీట్ల తయారీలో నెయ్యి ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇప్పుడు అమూల్ తీసుకున్న నిర్ణయతో స్వీట్ల ధరలు పెరగనున్నాయి.

కొత్త ధరలు ఇవే..

కేజీ నెయ్యి కార్టన్ ధర రూ.50 పెంచగా.. 500 గ్రాముల వెన్న ప్యాక్ ధర రూ.15 పెరిగింది. దీంతో పెరిగిన ధరలతో కేజీ నెయ్యి కార్టన్ ధర రూ.630 నుంచి రూ.680కి చేరుకుంది. ఇక 500 గ్రాములు స్వచ్ఛమైన నెయ్యి పౌచ్ ధర రూ.325 నుంచి రూ.345కి పెరిగింది. ఇక 100 గ్రాముల వెన్న క్యూబ్ ధర రూ.63 నుంచి రూ.66కి పెరగ్గా.. 500 గ్రాములు ప్యాక్ ధర రూ.310 నుంచి రూ.325కి పెంచినట్లు అమూల్ సంస్థ తెలిపింది. నెయ్యి, వెన్న కొనుగోలు చేసేవారిపై ఇది తీవ్ర ప్రభావం చూపనుంది. పండుగ సమయంలో వివిధ రకాల వంటల్లో నెయ్యి, వెన్న ఉపయోగిస్తుంటారు. ఇప్పుడు వీటి ధరలు పెరగడం సామాన్యులకు చేదువార్తగా చెప్పవచ్చు. పశువుల మేత, ప్యాకేజింగ్ ఖర్చు, ఇంధన ఖర్చుల ధరలు పెరగడమే వీటి ధరలు పెంచడానికి కారణమని అమూల్ చెబుతోంది.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అర్హులైన పేదలకి న్యాయం చేయాలి

మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





ప్రజా తెలుగు శక్తి నవంబర్:5(మిర్యాగూడ) డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో పారదర్శకత పాటించి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి కి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, మిర్యాలగూడ మున్సిపాలిటీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన 565 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో పారదర్శకత పాటించి, నిజమైన అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరుతూ, మిర్యాలగూడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో రెడ్డి కాలని పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించుకొని అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వాసితులతో ధర్నా నిర్వహించి ,అనంతరం మిర్యాలగూడ ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అప్పటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కృషితో మిర్యాలగూడ మున్సిపాలిటీకి 565 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో 40 ఇళ్లను భూనిర్వాసితులకు కేటాయించగా, మిగిలిన ఇళ్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి, వార్డుల వారీగా సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అయితే 194 ఇళ్లకు సంబంధించి ఎంపికైన వారికి అర్హత లేదనే కారణంతో పట్టాలు ఇవ్వలేదని, ప్రస్తుతం ఎలాంటి దరఖాస్తులు స్వీకరించకుండా, సమగ్ర సర్వే నిర్వహించకుండా ఇళ్ల కేటాయింపులు చేపట్టడం సరికాదన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలోని ఒక వార్డుకు చెందిన వారికి మరొక వార్డులో ఇళ్ల కేటాయించడం, మున్సిపాలిటీ పరిధిలో నివసించని మండలాల వారికి మున్సిపాలిటీలో ఇళ్లు కేటాయించడం సమంజసం కాదని పేర్కొన్నారు. అదేవిధంగా భూములు, ఇళ్లు కోల్పోయిన గుమాస్తాల కాలనీ, గుబిలి కాలనీలకు ఇచ్చిన 40 ఇళ్ల హామీలో మిగిలిన ఏడుగురికి కూడా న్యాయం చేయాలని కోరారు. కావున 194 ఇళ్లకు సంబంధించి తిరిగి దరఖాస్తులు స్వీకరించి, మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో సమగ్ర సర్వే నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించాలని, వార్డుల వారీగా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో ఇళ్లను కేటాయించాలని ఆర్డీవో నికోరినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ జోక్యాలకు, అవకతవకలకు తావులేకుండా నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మగ్దుం పాషా, పెద్ది శ్రీనివాస గౌడ్, ఎండి.మాజీద్,పద్మశెట్టి లక్ష్మి కోటేశ్వర రావు,దైద సత్యం, బంటు శ్రీనివాస్, నారాయణ,పాలరపు సత్యనారాయణ, +ణ= జాని, సాధినేని శ్రీనివాస రావు , సందేషి రజిని అంజన్ రాజు,పెండ్యాల పద్మ, కోదాటి రమా, గద్దం దీపిక విజయ్, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్,తిరుమలగిరి వజ్రం, లావూరి అరుణ సుధాకర్,వడ్డేపల్లి శ్రీనివాస,జన్నపాల సునీత కిరణ్,యర్రమళ్ళ దినేష్, మర్రి అంజిబాబు, తీరంశెట్టి సీతా కోటేశ్వర రావు, గంగుల బిక్షం యాదవ్,పిన్నబోయిన శ్రీనివాస యాదవ్, పశ్యా శ్రీనివాస రెడ్డి,ఎండి.షోయబ్,ఆయిల్ శ్రీను,మన్నెం శ్రీనివాస రెడ్డి,పెరుమాళ్ళ ధనమ్మ,బంటు నాగయ్య, రామావత్ భీమ్ల నాయక్,షేక్ ఖలీల్,నక్క సంధ్య,నేరెళ్ళ రవి,నేరెళ్ళ శివ,చిట్టిపోలు వెంకటేశ్వర్లు, చిమట వెంకటరాములు, తదితరులు పాల్గొన్నారు.

క్రెడిట్ కార్డుతో దీపావళి షాపింగ్ చేస్తున్నారా..? ఈ 4 జాగ్రత్తలతో మీరు సేఫ్



దీపావళి పండక్కి షాపింగ్ చేస్తుంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. ఈఎంఐ రూపంలో లేదా పర్సనల్ లోన్ తీసుకుని వస్తువులు కొంటుంటే జాగ్రత్తగా వ్యవహరించాలి. అనవసరమైన వస్తువులు కొనుగోలు చేయడం ద్వారా మీపై ఆర్థిక భారం మరింత పెరగవచ్చు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది ఇప్పుడు చూద్దాం.

దేశంలోని ప్రజలందరూ జరుపుకునే అతి పెద్ద పండుగ దీపావళి. ఈ పండక్కి చాలామంది షాపింగ్ చేస్తూ ఉంటారు. ఇంట్లోకి అవసరమయ్యే వస్తువులతో పాటు మొబైల్స్, దుస్తులు లాంటి వాటిని కొనుగోలు చేస్తుంటారు. అయితే పండుగ సందర్భంగా వివిధ సంస్థలు ఈఎంఐ ఆఫర్లను అందిస్తుంటాయి. వీటి మాయలో పడి చాలామంది ఎక్కువ ఖర్చు చేయడం, అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేయడం వల్ల నష్టపోయే అవకాశం ఉంది. ఈఎంఐలు కట్టలేక తర్వాత ఇబ్బందులు పడే ఛాన్స్ ఉంటుంది.

1 / 5

క్రెడిట్ కార్డుల ఈఎంఐలు, బై నవ్.. పే లేటర్ లాంటి ఆఫర్లు, పర్సనల్ లోన్లు, క్రెడిట్ లైన్లు వంటి మార్గాల ద్వారా మీరు పండక్కి షాపింగ్ చేస్తుంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల మీ నెలవారీ బడ్జెట్‌పై ప్రభావితం చూపుతుంది. దీని వల్ల అప్పులు పెరిగిపోవడం వల్ల కుటుంబ బడ్జెట్‌పై కూడా ఒత్తిడి పెరుగుతుంది. మీరు ఖర్చు పెట్టేముందు ఆర్థిక బాధ్యతలను గుర్తు చేసుకోవడం మంచిది.

2 / 5

తక్కువ వడ్డీ రేటు ఉంది కదా పర్సనల్ లోన్, క్రెడిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేయకండి. ప్రాసెసింగ్ ఫీజులు, జప్తు ఛార్జీలు, జీఎస్టీ, తిరిగి చెల్లించే కాలపరిమితులు వంటి వాటిని చెక్ చేయండి. ఈ ఛార్జీలు మీ రుణాలను మరింత పెంచుతాయి. అలాగే ఇప్పటికే ఉన్న ఈఎంఐలు, నెలవారీ ఖర్చులను లెక్క వేసుకోండి. ఫోన్, ఇతర అవసరాల కోసం మీరు చేసే ఖర్చులన్నీ కలిపితే పెద్దగా అనిపించవచ్చు.

3 / 5

యుటిలిటీ బిల్లులు, బీమా ప్రీమియంలు, ప్రస్తుత అప్పులు వంటి వాటిని పరిగణలోకి తీసుకోండి. షాపింగ్ చేసేటప్పుడు మీకు తక్షణం రుణం అందుతుందంటే.. క్రెడిట్ లభ్యత ఉందని పొరపాటు పడవద్దు. మీరు సౌకర్యవంతంగా తిరిగి చెల్లించగలిగే సామర్థ్యాన్ని అంచనా వేసుకోండి. ఏఐ ఆధారిత పేరోల్, ఫ్లాట్ ఫామ్స్ వంటి వాటిల్లో మీరు చెల్లించకలిగే సామర్థ్యాన్ని అంచనా వేసుకోండి.

4 / 5

పండుగ షాపింగ్ ఒక్కరోజులో పూర్తవుతుంది. కానీ ఈఎంఐ చెల్లింపులు కొన్ని నెలలపాటు కొనసాగుతాయి. తాత్కాలిక ఉత్సాహం కోసం దీర్ఘకాలిక ఆర్థిక ప్రాధాన్యతలకు భగం కలగకుండా చూసుకోండి. మీ పెట్టుబడులు, అత్యవరస నిధి హరించకుండా జాగ్రత్త పడండి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టపోకుండా ఉంటారు.

దీపావళి వేళ మొబైల్ వినియోగదారులకు బంపర్ ఆఫర్

రూ.149కే అన్‌లిమిటెడ్ రీఛార్జ్ ప్లాన్లు జియో, ఎయిర్‌టెల్‌లో ఇవే



వాయిస్ ఓన్లీ ప్లాన్స్ వచ్చేశాయి..

దీపావళి వేళ మొబైల్ వినియోగదారులకు శుభవార్త అందింది. ఎయిర్‌టెల్, జియో భారీ ఆఫర్ తీసుకొచ్చాయి. వాయిస్ ఓన్లీ ప్లాన్లను ప్రవేశపెట్టాయి. ఈ ప్లాన్లలో అన్‌లిమిటెడ్ కాల్స్ సదుపాయం పొందవచ్చు. ట్రాయ్ ఆదేశాలతో ఈ కొత్త ప్లాన్లు అందుబాటులోకి తీసుకొచ్చాయి. రూ.149 నుంచి ఈ ప్లాన్లు మొదలవుతున్నాయి. మొబైల్ వినియోగదారులకు దీపావళి సందర్భంగా భారీ ఊరట కలిగింది. పండుగ సందర్భంగా టెలికాం కంపెనీలు తక్కువ ధరతో కూడిన రీఛార్జ్ ప్లాన్లను తీసుకొచ్చాయి. ప్రముఖ టెలికాం సంస్థలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలతో పాటు ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కూడా తక్కువ ధర టారిఫ్ ప్లాన్లను ప్రవేశపెట్టాయి. దీపావళికి ముందే వీటిని అందుబాటులోకి తీసుకొచ్చాయి. రీచార్జ్‌ల కోసం ఎక్కువ ఖర్చు పెట్టేవారికి దీనితో ఊరట కలిగినట్లయింది. టెలికాం నియంత్రణ సంస్థవ డాట్ ఆదేశాలతో కంపెనీలన్నీ వాయిస్ ఓన్లీ ప్లాన్లను ప్రవేశపెట్టాయి. వీటి ధర రూ.200లోపు ఉన్నాయి. మొబైల్‌లో ఇంటర్నెట్ అవసరం లేనివారికి ఇవి బాగా ఉపయోగపడనున్నాయి.

ఇప్పటివరకు డేటాతో పాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ రీఛార్జ్ ప్లాన్లు ఉండేవి. డేటా అవసరం లేనివారు కూడా ఈ ప్లాన్లను ఎంచుకుని రీఛార్జ్ చేసుకోవాల్సి వచ్చేది. దీని వల్ల డబ్బులు ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వచ్చేది. అయితే డేటా అవసరం లేనివారి కోసం వాయిస్ ఓన్లీ ప్లాన్లను అందించాలని ఇటీవల డాట్ ఆదేశించింది. వెంటనే వీటిని అందుబాటులోకి తీసుకోవాలని టెలికాం కంపెనీలకు ఆదేశాలు జారీ ఇచ్చింది. ఈ ఆదేశాలతో టెలికాం సంస్థలన్నీ కేవలం వాయిస్ కాల్స్ సౌకర్యంతో కొత్త రీఛార్జ్ ప్లాన్లను తీసుకొచ్చాయి. వీటి ప్రారంభ ధర రూ.149 నుంచే మొదలవుతుంది. ఇంట్లో వైఫై ఉన్నవారు, ఇంటర్నెట్ అవసరం లేదనుకునేవారు ఈ ప్లాన్లను ఎంచుకోవచ్చు. కేవలం ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ కోసం ఫోన్లో సెకండ్ సిమ్ వాడేవారికి కూడా ఈ ప్లాన్లు యూజ్ అవుతున్నాయి.

వాయిస్ రీఛార్జ్ ప్లాన్లు ఇవే..

రిలయన్స్ జియో రూ.147 ప్లాన్ తీసుకొచ్చింది. ఈ ప్లాన్ వ్యాలిడిటీ 22 రోజులు మాత్రమే ఉంటుంది. అన్‌లిమిటెడ్ కాల్స్, 300 ఎస్ఎంఎస్‌లు ఉపయోగించుకోవచ్చు. 28 రోజుల ప్లాన్ ధర రూ.177, 30 రోజుల ప్లాన్ ధర రూ.196, ఒక క్యాలెండర్ ప్లాన్ ధర రూ.197గా నిర్ణయించింది

ఇక 84 రోజుల వ్యాలిడిటీ రీఛార్జ్ ప్లాన్ ధర రూ.448గా ఉంది. ఇందులో అన్‌లిమిటెడ్ కాల్స్, వెయ్యి ఎస్ఎంఎస్‌ల సౌకర్యం అందుబాటులో ఉంటుంది

336 రోజుల వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ.1748గా ఉంది

ఎయిర్‌టెల్ 28 రోజుల వాయిస్ ప్లాన్ ధర రూ.185, 30 రోజుల ప్లాన్ ధర రూ.203, క్యాలెండర్ నెల ప్లాన్ ధర రూ.206, 84 రోజుల ప్లాన్ ధర రూ.469, 365 రోజుల ప్యాన్ ధర రూ.1849గా ఉంది వొడాఫోన్ ఐడియా 25 రోజుల వ్యాలిడిటీ వాయిస్ ఓన్లీ ప్లాన్ ధర రూ.179, 28 రోజుల వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ.158, 30 రోజుల వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ.203గా ఉంది.

ప్రజా తెలుగు శక్తి
TELUGU DAILY

సచిన్ ఆల్?టైమ్? రికార్డ్?ను బ్రేక్ చేసిన విరాట్ - వన్డేల్లో ఛేజింగ్ మాస్టర్?గా కింగ్ కోహ్లీ

విరాట్ కోహ్లీ తాజాగా మరో అరుదైన ఘనత సాధించాడు. వన్డేల్లో సచిన్ నెలకొల్పిన ఒక రికార్డును బ్రేక్ చేశాడు.



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించాడు. న్యూజిలాండ్?తో తొలి వన్డేలో ఛేజింగ్?లో అద్భుతమైన ఇన్నింగ్స్?తో అతడు ఈ ఘనత సాధించాడు. 51 బంతుల్లోనే 74 పరుగులు చేసిన విరాట్ టీమ్ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలోనే టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ తెందుల్కర్ రికార్డును బ్రేక్ చేశాడు. అలాగే వన్డే క్రికెట్ చరిత్రలో మరో కీలక రికార్డును నెలకొల్పాడు.

సచిన్‌ను అధిగమించిన విరాట్

వన్డే ఫార్మాట్? లక్ష్య ఛేదనలో అత్యధిక పరుగులు బాదిన క్రికెటర్?గా విరాట్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటిదాకా వన్డేల్లో ఛేజింగ్?ల్లో విరాట్ 66.54 యావరేజ్?తో 8741 పరుగులు చేశాడు. ఈ క్రమంలో 'మాస్టర్ బ్లాస్టర్' సచిన్ తెందుల్కర్ పేరిట ఉన్న రికార్డును కోహ్లీ అధిగమించాడు. సచిన్ 42.33 సగటుతో 8,720 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్?లో 54 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద సచిన్ రికార్డును విరాట్ బ్రేక్ చేశాడు. ఈ జాబితాలో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 6,801 పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంకకు మాజీ దిగ్గజం సనత్ జయసూర్య 5,742 పరుగులతో నాలుగో స్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ జాక్వెస్ కలిస్ 5,575 పరుగులతో ఐదో స్థానంలో ఉన్నాడు

తొలి వన్డేలో భారత్ విజయం- రాణించిన అర్షదీప్, విరాట్ కోహ్లీ


న్యూజిలాండ్?తో జరిగిన తొలి వన్డేలో టీమ్ఇండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా భారత్ ? టార్గెట్?ను 32ఓవర్లకు 143పరుగులుగా నిర్ణయించారు.



న్యూజిలాండ్?తో ఐదు వన్డేల సిరీస్?ను భారత్ ఘన విజయంతో ఆరంభించింది. ఆక్లాండ్ వేదికగా బుధవారం జరిగిన తొలి వన్డేలో టీమ్ఇండియా డక్?వర్త్ లూయిస్ పద్ధతిలో 5 వికెట్ల తేడాతో నెగ్గింది. వర్షం కారణంగా 32 ఓవర్లలో 143 పరుగుల టార్గెట్? నిర్ణయించగా, భారత్ 22.4 ఓవర్లలో ఛేదించింది. విరాట్ కోహ్లీ (74 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించాడు. కెప్టెన్ శుభ్?మన్ గిల్ (37) ఫర్వాలేదనిపించాడు. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ 3, కైల్ జెమీసన్, నథన్ స్మిత్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు.186 పరుగుల ఛేదనలో భారత్? తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ (0) వికెట్ కోల్పోయింది. జెమీసన్ వేసిన తొలి ఓవర్ ఆఖరి బంతికి రోహిత్ క్యాచౌట్ అయ్యాడు. అనంతరం విరాట్ కోహ్లీతో కలిసి గిల్ ఇన్నింగ్స్?ను ముందుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో వర్షం పలుమార్లు ఆటకు అంతరాయం కలిగించింది. దీంతో అంపైర్లు ఓవర్లు కుదించారు. 32 ఓవర్లకు 143 పరుగుల టార్గెట్? నిర్ణయించారు. విరాట్ -గిల్ రెండో వికెట్?కు 113 పరుగులు జోడించారు. 19 ఓవర్?లో గిల్, 20వ ఓవర్లో కోహ్లీ ఔటయ్యాడు. శ్రేయస్ (15) ఫెయిల్ అయ్యాడు. రాహుల్ (3), నమన్ ధీర్ (5) మ్యాచ్?ను ముగించారు.

రోహిత్ శర్మ మెరుపు ఫీల్డింగ్- సూపర్? త్రో తో మిచెల్ రనౌట్

ఆక్లాండ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో రోహిత్ శర్మ తన ఫీల్డింగ్?తో ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది.



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ న్యూజిలాండ్?తో తొలి వన్డే మ్యాచ్?లో తన మెరుపు ఫీల్డింగ్?తో ఆకట్టుకున్నాడు. 'ఏజ్ ఈజ్ జస్ట్ నెంబర్' అనేది నిరూపిస్తూ 39ఏళ్ల హిట్?మ్యాన్ అద్భుతమైన త్రో తో ప్రత్యర్థి బ్యాటర్?ను రనౌట్ చేశాడు. దీంతో మైదానంలో చిరుతగా కదులుతూ తన ఫిట్?నెస్? లెవెల్?ను మరోసారి చాటుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. వయసు పెరిగే కొద్దీ రోహిత్? ఫిట్?నెస్ మెరుగుపడుతోందంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇన్నింగ్స్ 22వ ఓవర్?ను అక్షర్ పటేల్ బౌలింగ్? చేసేందుకు వచ్చాడు. ఈ ఓవర్ తొలి బంతికి క్రీజులో ఉన్న గ్లెన్ ఫిలిప్స్? లెగ్ సైడ్ వైపు బంతిని పుష్ చేశాడు. అయితే రన్ కోసం ప్రయత్నించే క్రమంలో బ్యాటర్లిద్దరి మధ్య కన్?ఫ్యూజన్ నెలకొంది. దీంతో అనుమానంగానే నాన్ స్ట్రైక్?లో ఉన్న డారిల్ మిచెల్ రన్ కోసం ప్రయత్నించాడు. ఇంతలోనే మిడ్ వికెట్?లో ఫీల్డింగ్ చేస్తున్న రోహిత్ మెరుపు వేగంతో దూసుకొచ్చి బంతిని అందుకొని నేరుగా వికెట్ కీపర్ రాహుల్?కు త్రో విసిరాడు. బంతి అందుకున్న రాహుల్ రెప్పపాటులో వికెట్లను గిరాటేశాడు. దీంతో మిచెల్ రనౌట్?గా పెలియన్?కు వెళ్లాడు. రోహిత్ ఫీల్డింగ్?కు మిచెల్? సైతం ఆశ్చర్యపోయాడు. ఇక 41 బంతుల్లో డారిల్ మిచెల్ 28 పరుగులు చేశాడు.

'వైభవ్? విషయంలో అలా చేయాల్సింది కాదు- నా దృష్టిలో అది పారపాటే'- సెలక్టర్లకు సచిన్ హెచ్చరిక!

చిన్న వయసులోనే వైభవ్ సూర్యవంశీకి నాయకత్వ బాధ్యతలు తీసుకోవడంపై సచిన్ తెందుల్కర్ తన అభిప్రాయాలను షేర్ చేసుకున్నారు. ఆయన ఏమన్నాడంటే?



చిన్న వయస్సులోనే యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి నాయకత్వ బాధ్యతలు అప్పగించడంపై భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ తన అభిప్రాయాలను షేర్ చేసుకున్నాడు. 15ఏళ్ల వయసులోనే సూర్యవంశీకి వైస్?కెప్టెన్ బాధ్యతను అప్పగించడం తొందరపాటు నిర్ణయమేనని అన్నాడు. యువ ఆటగాళ్లకు మొదట రెడ్ బాల్ క్రికెట్‌లో (ఫస్ట్ క్లాస్ క్రికెట్) వీలైనన్ని ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం కల్పించాలని, దేశవాళీలో వాళ్లు క్రమంగా ఎదిగేలా చూడాలని ఆయన పేర్కొన్నాడు. తాజాగా రిడిట్ వేదికగా క్వశ్చన్ అండ్ ఆన్సర్ సెషన్?లో సచిన్ ఈ మేరకు వ్యాఖ్యానించాడు.

కివీస్‌పై భారత్ ఘన విజయం

కివీస్‌తో జరిగిన తొలి వన్డేలో భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

విరాట్ కోహ్లీ విధ్వంసకర ఇన్నింగ్స్..

కివీస్‌పై భారత్ ఘన విజయం



దిశ, వెబ్‌డెస్క్: న్యూజిలాండ్‌తో ఈడెన్ పార్క్ వేదికగా జరిగిన తొలి వన్డేలో భారత జట్టు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. అద్భుతమైన పేస్ లైనప్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మెరుపు ఇన్నింగ్స్‌తో కదం తొక్కిన వేళ భారత్ 5 వికెట్ల తేడాతో డక్‌వర్త్ లూయిస్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి, 5 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే, టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్న భారత్ ధాటికి కివీస్ బ్యాటర్లు తడబడ్డారు. భారత బౌలర్ల కట్టుదిట్టమైన దాడికి న్యూజిలాండ్ జట్టు 40.2 ఓవర్లలో 185 పరుగులకే కుప్పకూలింది. కివీస్ ఇన్నింగ్స్‌లో బ్లైర్ టిక్నర్ (34 నాటౌట్), టిమ్ సీఫర్ట్ (38), గ్లెన్ ఫిలిప్స్ (30) పరుగులతో పర్వాలేనిపించారు. భారత యువ బౌలర్లు కివీస్ బ్యాటింగ్ ఆర్డర్‌ను పడగొట్టడంలో కీలక పాత్ర పోషించారు. అర్షదీప్ సింగ్ 4 వికెట్లు, గుర్నూర్ బ్రార్, 3 వికెట్లు, అన్షుల్ కాంబోజ్ 2 వికెట్లు తీసి ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేశారు. సచిన్ రికార్డును వెనక్కి నెట్టిన కోహ్లీ.. వన్డే క్రికెట్‌లో మరో వరల్డ్ రికార్డు బ్రేక్

వర్షం పడినా.. విరాట్ కోహ్లీ జోరు

అయితే, మ్యాచ్ మధ్యలో వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను డక్‌వర్త్ లూయిస్ పద్ధతి అంపైర్లు భారత్ టార్గెట్‌ను 143 పరుగులకు కుదించారు. ఈ లక్ష్యాన్ని టీమిండియా 22.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయవంతంగా ఛేదించింది. భారత్ విజయంలో విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించాడు. కేవలం 51 బంతుల్లోనే 13 ఫోర్లు, 1 సిక్సర్‌తో అజేయంగా 74 పరుగులు సాధించి జట్టును విజయతీరాలకు చేర్చారు. అదేవిధంగా కెప్టెన్, యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ 37 పరుగులు చేసి మంచి సహకారం అందించారు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినప్పటికీ, కోహ్లీ చురుకైన బ్యాటింగ్‌తో భారత్ సులభంగా విజయాన్ని అందుకుంది. అద్భుతమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్న అన్షుల్ కాంబోజ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును సొంతం చేసుకున్నారు.

ఫీల్డింగ్‌లో రెచ్చిపోయిన 'రో-కో'.. 185 పరుగులకే న్యూజిలాండ్ ఆలౌట

ఆక్లాండ్ వన్డేలో అర్ష్‌దీప్ సింగ్ (4/70) ధాటికి కీవీస్ 185 రన్స్‌కు ఆలౌటైంది. రోహిత్ రనౌట్, కోహ్లీ ఒంటిచేతి క్యాచ్ ఇన్నింగ్స్ లో హైలెట్ గా మారింది.



ఫీల్డింగ్?లో రెచ్చిపోయిన రో-కో.. 185 పరుగులకే న్యూజిలాండ్ ఆలౌట్దిశ, డైనమిక్ బ్యూరో: న్యూజిలాండ్‌తో ఆక్లాండ్ వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా బౌలర్లు చెలరేగిపోయారు. భారత పేసర్ల ధాటికి కివీస్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాట పట్టారు. అర్ష్‌దీప్ సింగ్ నాలుగు వికెట్లతో సత్తాచాటగా, గుర్నూర్ బ్రార్, అన్షుల్ కాంబోజ్ కూడా కీలక వికెట్లు పడగొట్టారు. దీంతో న్యూజిలాండ్‌ను 40.2 ఓవర్లలో 185 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో నాలుగు వికెట్లతో అర్ష్‌దీప్ సింగ్ చెలరేగిపోగా మరోవైపు గుర్నూర్ బ్రార్ కూడా రెండు కీలక వికెట్లు తీసి న్యూజిలాండ్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. అన్షుల్ కాంబోజ్ సైతం సత్తాచాటాడు.సచిన్ రికార్డును వెనక్కి నెట్టిన కోహ్లీ.. వన్డే క్రికెట్‌లో మరో వరల్డ్ రికార్డు బ్రేక్

గ్రౌండ్?లో దుమ్మురేపిన రో-కో:

ఫస్ట్ ఇన్నింగ్స్ లో ఫీల్డింగ్ చేసిన టీమిండియా స్క్వాడ్ లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తమదైన స్టైల్ లో మెరుపు వేగంతో ఫీల్డింగ్ చేసి ఇన్నింగ్స్ లో హైలెట్?గా నిలిచారు. కోహ్లీ సెకండ్ స్లిప్‌లో బంతి గాల్లోకి లేస్తూ నేలను తాకే లోపే ఒంటిచేత్తో అద్భుతమైన క్యాచ్‌ను అందుకుని అభిమానులను మురిపించగా.. రోహిత్ శర్మ డైవింగ్ రనౌట్ చేశాడు. దీంతో వీరిద్దరి ఫిట్‌నెస్‌కు, ఫీల్డింగ్ నైపుణ్యాలకు పదును తగ్గలేదని అభిమానులు చర్చించుకుంటున్నారు. విరాట్ కోహ్లీ విధ్వంసకర ఇన్నింగ్స్.. కివీస్‌పై భారత్ ఘన విజయం

ఆఖర్లో టిక్నేర్ దూకుడు:

కివీస్ ఆటగాళ్లలో ఓపెనర్ టిమ్ సీఫర్ట్ (38) టాప్ స్కోరర్ కాగా.. ఆఖర్లో బ్లెయిర్ టిక్నెర్ (34) దూకుడుగా ఆడి జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందజేశాడు. అర్ష్‌దీప్ సింగ్ (4/70) తన కోటాలో చివరి ఓవర్ వేసే సమయంలో ఐదో వికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించగా ఆ ఓవర్లో టిక్నెర్ మూడు సిక్స్‌లు బాదాడు. వాటికి అదనంగా మరో రెండు వైడ్లు వేయడంతో హర్షదీపి ఈ ఒక్క ఓవర్‌లోనే మొత్తం 23 పరుగులు ఇచ్చాడు. ఇక కివీల్ ఆటగాళ్లలో గ్లెన్ ఫిలిప్స్ (30), డారిల్ మిచెల్ (28), జాకబ్ డఫీ (15లి) ఫర్వాలేదనిపించారు. విల్ యంగ్ (9), హెన్రీ నికోల్స్ (9), టామ్ లేథమ్ (3), శాంట్నర్ (4), నాథన్ స్మిత్ (1), జేమీసన్ (1) విఫలం అయ్యాడు.

టీమిండియా బౌలర్ల దెబ్బకు కివీస్ విలవిల.. ఏడో వికెట్ కోల్పోయిన న్యూజిలాండ్

న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో భారతబౌలర్లు జూలు విదిల్చారు. కీవీస్ బ్యాటర్లపై విరుచుకుపడ్డారు.



టీమిండియా బౌలర్ల దెబ్బకు కివీస్ విలవిల.. ఏడో వికెట్ కోల్పోయిన న్యూజిలాండ్ దిశ, డైనమిక్ బ్యూరో: న్యూజిలాండ్‌తో ఆక్లాండ్ వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో భారత బౌలర్లు జూలు విదిల్చారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిర్ణయాన్ని నిజం చేస్తూ, భారత పేసర్లు ఆరంభం నుంచే కీవీస్ బ్యాటర్లపై విరుచుకుపడ్డారు. పదునైన బౌలింగ్‌తో కీవీస్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశారు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వరుస వికెట్లతో కీవీస్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. 5వ ఓవర్లోనే విల్ యంగ్ (9)ను అవుట్ చేసి తొలి వికెట్ అందించిన అర్ష్‌దీప్, ఆ తర్వాత 9వ ఓవర్లో హెన్రీ నికోల్స్ (9)ను కూడా పెవిలియన్ చేర్చాడు.ఆ తర్వాత బౌలింగ్‌కు వచ్చిన గుర్నూర్ బ్రార్ కూడా రెండు కీలక వికెట్లు తీసి న్యూజిలాండ్‌ను కోలుకోకుండా చేశాడు. షార్ట్ పిచ్ బాల్‌తో ప్రమాదకరమైన టిమ్ సైఫెర్ట్‌ను పెవిలియన్ పంపాడు. అనంతరం అన్షుల్ బౌలింగ్ లో శాంట్నర్ క్లీన్‌బౌల్డ్ తో పెవిలియన్ బాట పట్టగా ఆ తర్వాత బ్యాటింగ్ కు వచ్చిన స్మిత్ కాంబోజ్ బౌలింగ్ లో కోహ్లీకి క్యాచ్ ఇచ్చి వెనుతిరిగాడు.ప్రస్తుతం కివీస్ స్కోర్ 28.3 ఓవర్లకు 115/7. క్రీజ్ లో గ్లెన్ ఫిలిప్స్ (12లి), జెమీసన్(0లి) క్రీజ్ లో ఉన్నారు.సచిన్ రికార్డును వెనక్కి నెట్టిన కోహ్లీ.. వన్డే క్రికెట్‌లో మరో వరల్డ్ రికార్డు బ్రేక్

రోహిత్ మెరుపు ఫీల్డింగ్:

ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ మైదానంలో అద్భుతమైన ఫీల్డింగ్‌తో మెరిశాడు. గ్లెన్ ఫిలిప్స్ కవర్స్ వైపు బంతిని నెట్టి క్విక్ సింగిల్ కోసం ప్రయత్నించగా రోహిత్ డైవ్ చేస్తూ బంతిని అందుకుని నాన్-స్ట్రైకర్ వైపు త్రో విసరడంతో డారిల్ మిచెల్ రనౌట్‌గా వెనుతిరిగాడు. రోహిత్ శర్మ డైవింగ్ రనౌట్ మ్యాచ్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విరాట్ కోహ్లీ విధ్వంసకర ఇన్నింగ్స్.. కివీస్‌పై భారత్ ఘన విజయం

టీమిండియా తుదిజట్టు:

శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, అన్షుల్ కాంబోజ్, ఔకిబ్ నబీ, గుర్నూర్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్ 185 పరుగులకే న్యూజిలాండ్ ఆలౌట్

న్యూజిలాండ్ తుదిజట్టు:

టిమ్ సీఫెర్ట్, విల్ యంగ్, హెన్రీ నికోల్స్, డారిల్ మిచెల్, టామ్ లాథమ్(వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ సాంట్నర్(కెప్టెన్), నాథన్ స్మిత్, కైల్ జామిసన్, జాకబ్ డఫీ, బ్లెయిర్ టిక్నర్

పరుగులు చేయకపోయిన మ్యాచ్?ను గెలిపించింది మాత్రం రోహితే

న్యూజిలాండ్‌తో ఆక్లాండ్‌లో జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్‌లో నిరాశపరిచాడు.కైల్ జేమీసన్ బౌలింగ్‌లో పరుగులు ఏమీ తెరవకుండానే పెవిలియన్ బాట పట్టాడు. అయితే బ్యాటింగ్‌లో విఫలమైనా ఫీల్డింగ్‌లో మాత్రం జట్టుకు కీలకంగా మారాడు. ముఖ్యంగా డారిల్ మిచెల్‌ను రనౌట్ చేసిన తీరు మ్యాచ్‌ను మలుపు తిప్పింది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా రోహిత్ ప్రదర్శనను ప్రత్యేకంగా ప్రస్తావించాడు.

రోహిత్ రనౌట్‌తో మారిన మ్యాచ్ పరిస్థితి

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 22వ ఓవర్‌లో ఈ కీలక ఘటన చోటుచేసుకుంది. అక్షర్ పటేల్ వేసిన బంతిని గ్లెన్ ఫిలిప్స్ లెగ్ సైడ్ వైపు ఆడి సింగిల్ కోసం ప్రయత్నించాడు. అయితే నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న డారిల్ మిచెల్, ఫిలిప్స్ మధ్య సమన్వయం కుదరలేదు. ఈ గందరగోళాన్ని రోహిత్ శర్మ వెంటనే గుర్తించాడు. బంతిని అందుకున్న అతడు వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ వైపు అండర్ ఆర్మ్ త్రో విసిరాడు. రాహుల్ వేగంగా బెయిల్స్ పడగొట్టడంతో క్రీజు బయట ఉన్న మిచెల్ రనౌట్ అయ్యాడు. అప్పటికే ప్రమాదకరంగా మారుతున్న మిచెల్, ఫిలిప్స్ భాగస్వామ్యానికి దీంతో తెరపడింది.

రోహిత్ రనౌట్ మ్యాచ్ టర్నింగ్ పాయింట్

మ్యాచ్ తర్వాత శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. భారత బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్ కూడా అద్భుతంగా ఉందని చెప్పాడు. ముఖ్యంగా రోహిత్ చేసిన రనౌట్ మ్యాచ్ ను మార్చిందని అభిప్రాయపడ్డాడు. మిచెల్, ఫిలిప్స్ భాగస్వామ్యం ప్రమాదకరంగా మారుతోందని, భారత్‌లోనూ వీరిద్దరూ మంచి బ్యాటింగ్ చేశారని గుర్తుచేశాడు. అలాంటి సమయంలో రోహిత్ చురుకైన ఫీల్డింగ్‌తో కీలక వికెట్ అందించాడని ప్రశంసించాడు. అందుకే సున్నా పరుగులకే ఔటైనా రోహిత్‌కు గిల్ గెలుపు క్రెడిట్ ఇచ్చాడు.

కాంబోజ్ బౌలింగ్‌పై కెప్టెన్ ప్రశంసలు

ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన అన్షుల్ కాంబోజ్‌ను కూడా గిల్ అభినందించాడు. ఇలాంటి పిచ్‌లపై కాంబోజ్ బౌలింగ్ చాలా ఉపయోగపడుతుందని చెప్పాడు. అతడు వేగంగా బంతులు వేయడంతో పాటు సీమ్ కదలికను రాబట్టగలడని వివరించాడు. పిచ్ నుంచి పెద్దగా సహకారం లభించని సమయంలోనూ అదనపు బౌన్స్ రాబట్టడం అతడి ప్రత్యేకతగా పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో కాంబోజ్ 10 ఓవర్లలో 22 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అతడి పొదుపైన బౌలింగ్ న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో కీలకమైంది.

కోహ్లీ హాఫ్ సెంచరీతో భారత్‌కు విజయం

తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌటైంది. టిమ్ సీఫర్ట్ 38, గ్లెన్ ఫిలిప్స్ 30 పరుగులు చేశారు. చివర్లో బ్లెయిర్ టిక్నర్ 23 బంతుల్లో 34 పరుగులు చేసి జట్టుకు కొంత ఊరటనిచ్చాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ నాలుగు, గుర్నూర్ బ్రార్ మూడు, అన్షుల్ కాంబోజ్ రెండు వికెట్లు తీశారు. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా నిర్ణయించారు. ఛేదనలో కోహ్లీ 51 బంతుల్లో 74 పరుగులు చేయగా, గిల్‌తో కలిసి రెండో వికెట్‌కు 113 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. చివరకు భారత్ 22.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది.

‘రామాయణం’ మూవీ రివ్యూ



‘రామాయణం’ మూవీ రివ్యూ నటీనటులు: రణబీర్ కపూర్- సాయిపల్లవి- యశ్- రవి దూబే- అరుణ్ గోవిల్- లారా దత్తా- రకుల్ ప్రీత్ సింగ్- కాజల్ అగర్వాల్- వివేక్ ఒబెరాయ్ తదితరులు

సంగీతం: హన్స్ జిమ్మర్- ఏఆర్ రెహమాన్

ఛాయాగ్రహణం: పంకజ్ కుమార్-మహేష్ లిమాయే

నిర్మాత: నమిత్ మల్హోత్రా

స్క్రీన్ ప్లే: నితీశ్ తివారి- శ్రీధర్ రాఘవన్

మాటలు: నితీశ్ తివారి- శ్రేయస్ జైన్ (తెలుగు అనువాదం: ఆకెళ్ళ శివప్రసాద్) దర్శకత్వం: నితీశ్ తివారి మన పురాణాల్లో ఎన్నిసార్లు చూసినా తనివి తీరని గాథలల్లో ‘రామాయణం’ ఒకటి. వివిధ భాషల్లో దీనికి అనేక అడాప్షన్స్ చూశాం. కొన్నేళ్ల ముందు ప్రభాస్ ప్రధాన పాత్రలో వచ్చిన ‘ఆదిపురుష్’ రామాయణ గాథతో తెరకెక్కిందే. కానీ అది ప్రేక్షకుల తిరస్కరణకు గురైంది. ఇప్పుడు మళ్లీ బాలీవుడ్ నుంచి భారీ స్థాయిలో రామాయణాన్ని రూపొందించారు. రణబీర్ కపూర్ రాముడిగా.. సాయిపల్లవి సీతగా.. యశ్ రావణుడిగా నటించిన ఈ చిత్రాన్ని నితీశ్ తివారి రూపొందించగా.. నమిత్ మల్హోత్రా ప్రొడ్యూస్ చేశాడు. రామాయణం పార్ట్-1 ఈ రోజే భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఈ అడాప్షన్ ఎలా ఉందో చూద్దాం పదండి. కథ: శివుడి అనుగ్రహంతో ఒక్కో లోకాన్ని జయిస్తూ దేవతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తాడు రావణుడు (యశ్). తన చేతిలో ఓటమి పాలైన ఇంద్రుడు.. రావణుడి అకృత్యాలకు ఎలా అడ్డుకట్ట వేయాలో తెలియని అయోమయంలో పడిపోయి మునీశ్వరులను పరిష్కారం కోరుతాడు. అప్పుడే మహావిష్ణువు కొత్త అవతారం అయోధ్యలో రాముడి రూపంలో రాబోతోందని, అతనే రావణుడి పీడ విరగడ చేస్తాడని మునీశ్వరులు సెలవిస్తారు. అలా అయోధ్యలో రాముడు (రణబీర్ కపూర్) జన్మిస్తాడు. యుద్ధ విద్యల్లో ఆరితేరిన రాముడు.. స్వయంవరంలో సీత (సాయిపల్లవి)ని వరించి పెళ్లాడతాడు. తండ్రి కోరిక మేరకు అయోధ్యకు కొత్త రాజుగా పట్టాభిషేకానికి సిద్ధమైన రాముడికి.. భార్య, సోదరుడు లక్ష్మణుడితో కలిసి వనవాసానికి వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. అక్కడికి వెళ్లాక రావణుడు సీతను అపహరించి లంకకు తీసుకెళ్లే వరకు నడిచే కథ ఇది.

కథనం-విశ్లేషణ: రామాయణం కథ గురించి.. అందులోని గొప్పదనం గురించి భారతీయులకు, ముఖ్యంగా తెలుగు వాళ్లకు కొత్తగా చెప్పాల్సిన పని లేదు. ఎన్నోసార్లు ఆ కథను తెర మీద చూశాం. కానీ సరిగ్గా తీస్తే ఎన్నిసార్లు చూసినా తనివి తీరని కథే అది. కొన్నేళ్ల ముందు ‘ఆదిపురుష్’ టీం రామాయణాన్ని ఎంతగా చెడగొట్టాలో అంతగా చెడగొట్టింది. దీంతో బాలీవుడ్ నుంచి రామాయణం మీద ఇంకో సినిమా అనగానే.. ఆసక్తి కంటే భయమే కలిగింది. కానీ ‘దంగల్’ దర్శకుడు నితీశ్ తివారి రూపొందించిన ‘రామాయణం’ను చూడడానికి ఎంతమాత్రం భయపడాల్సిన పని లేదు. ‘ఆదిపురుష్’లో మాదిరి అర్థం లేని క్రియేటివిటీ చూపించకుండా.. సాంకేతికతను గొప్పగా ఉపయోగించుకుంటూ ‘రామాయణం’ను విజువల్ వండర్ గా తీర్చిదిద్దింది నితీశ్ అండ్ కో. ఇండియన్ సినిమాలో ఇంత గొప్పగా విజువల్ ఎఫెక్ట్స్ ను ఉపయోగించుకున్న సినిమా ఇంకోటి లేదు అంటే అతిశయోక్తి కాదు. ఈ విషయంలో ‘బాహుబలి’ని కూడా మించిపోయే ఔట్ పుట్ చూడొచ్చు సినిమాలో. కాకపోతే ఏ హంగులూ లేని రోజుల్లో బ్లాక్ అండ్ వైట్ లో తీసిన మన ‘సంపూర్ణ రామాయణం’ సినిమాను చూసినపుడు కలిగిన డివైన్ ఫీలింగ్ ను ఈ ‘రామాయణం’ తీసుకురాలేకపోయింది. విజువల్ గా ఎంత గొప్పగా ఉన్నా.. ఎమోషనల్ డెప్త్ మిస్సవడం వల్ల ‘రామాయణం’లో ఏదో మిస్సయిన ఫీలింగ్ మాత్రం కలుగుతుంది. ‘ర్షమాయణం’ కథ చాలాసార్లు విన్నది.. చూసిందే కాబట్టి.. తెలిసిన విషయాలను తెర మీద ఎలా ప్రెజెంట్ చేశారా అని చూస్తాం. ఈ ప్రెజెంటేషన్ విషయంలో లోపాలు ఎంచలేని విధంగా.. చాలా నీట్ గా ప్రతి సన్నివేశాన్నీ తీర్చిదిద్దింది నితీశ్ తివారి అండ్ టీం. మనం ఎప్పుడూ రామాయణంలో చూసే ఘట్టాలకు తోడు.. ఇందులో కొన్ని అదనపు సన్నివేశాలున్నాయి. అలాగే ఇంతకుముందు సింపుల్ గా.. షార్ట్ గా చూసిన సన్నివేశాలను ఇందులో కొంచెం లెంగ్తీగా.. చాలా గ్రాండ్ గా చూస్తాం. ఉదాహరణకు రావణుడి చెల్లెలు శూర్పణఖ అనగానే మనకు గుర్తొచ్చేది.. ఆమె రాముడిని చూసి మోహించడం.. రాముడు ఆమె ముక్కుకోసి పంపించినందుకు రావణుడు సీతను అపహరించడం.. ఈ సన్నివేశాలే. కానీ ఇందులో శూర్పణఖ భర్త విద్యుద్జీవుడికి సంబంధించి ఒక ఎపిసోడ్ చూస్తాం. అలాగే సీతను రావణుడు అపహరిస్తుంటే.. జటాయువు ఎదురుపడి పోరాడే సన్నివేశాన్ని ఒకట్రెండు నిమిషాల వ్యవధిలో చూసి ఉంటాం. కానీ ఇందులో అదే ఒక క్లైమాక్సులా మారి అరగంట పాటు ప్రేక్షకులను విజువల్ మాయాజాలంలో ముంచెత్తి అద్భుత అనుభూతిని పంచుతుంది. ఆ ఘట్టాన్ని డిజైన్ చేసిన తీరును.. అందులో విజువల్ ఎఫెక్ట్స్ ను ఎంత కొనియాడినా తక్కువే. మొత్తంగా ఇండియన్ సినిమా చరిత్రలోనే విజువల్ గా ఇదొక స్టాండౌట్ ఎపిసోడ్ అని చెప్పొచ్చు. ఇలాంటి మరికొన్ని కళ్లు చెదిరే ఘట్టాలు ‘రామాయణం’లో ఉన్నాయి, కాకపోతే ‘రామాయణం’ విజువల్ గా ఎంత గొప్పగా అనిపించినప్పటికీ.. ప్రేక్షకులను ఎమోషనల్ గా కదిలించడంలో.. రామాయణ గాథను తెర మీద చూస్తే వచ్చే డివైన్ ఫీలింగ్ తీసుకురావడంలో మాత్రం అనుకున్నంత మేర విజయవంతం కాలేకపోయింది. ఇందులో ఫలానా సన్నివేశం బాగా లేదు అని చెప్పలేం. చాలా సిన్సియర్ గా.. మనసు పెట్టి సన్నివేశాలను తీర్చిదిద్దింది చిత్ర బృందం. ఎంతో ఆడంబరంగా కనిపించే అయోధ్యను చూపించినా.. అడవిలో రాముడు ఉండే చిన్న కుటీరాన్ని చూపించినా.. దృశ్యం మాత్రం కంటికి ఎంతో ఇంపుగా అనిపిస్తుంది. సన్నివేశాలను తీర్చిదిద్దిన విధానంతో పాటు నటీనటులు హావభావాలు.. మాటలు.. అన్నీ బాగా కుదిరాయి. అన్నీ బాగున్నా సరే.. రామాయణ గాథను చూస్తే రావాల్సిన డివైన్ ఫీలింగ్ మాత్రం తీసుకురాలేకపోయారు. సీతారాముల మధ్య భావోద్వేగ బంధాన్ని బలంగా చూపించడంలో.. ప్రేక్షకులకు కూడా ఆ పాత్రలతో ఎమోషనల్ కనెక్ట్ క్రియేట్ చేయడంలో టీం ఫెయిలైందనే చెప్పాలి. ఇది కనుక సరిగ్గా జరిగి ఉంటే ‘రామాయణం’ అద్భుత దృశ్య కావ్యంగా మారేది. ఎమోషనల్ డెప్త్ మిస్సయినా సరే.. ‘రామాయణం’ సిన్సియర్ అండ్ గ్రేట్ ఎఫర్ట్ అనడంలో సందేహమే లేదు. కేవలం ఇందులో విజువల్స్ కోసమే ఒకసారి చూడొచ్చు. క్లైమాక్సులో వచ్చే జటాయుడు ఫైట్ సహా ప్రతి యాక్షన్ ఘట్టాన్నీ అద్భుతంగా తీర్చిదిద్దారు. విజువల్ ఎఫెక్ట్స్ అవసరమైన మేరే ఉపయోగించుకుంటూ.. కథను కమ్మేయకుండా చూసుకోవడం ప్రశంసనీయం. మూడు గంటలకు పైగా సుదీర్ఘ నిడివి.. స్లో నరేషన్.. కొన్ని సాగతీత సన్నివేశాలను పక్కన పెడితే.. ‘రామాయణం’లో ఎంగేజింగ్ ఎపిసోడ్లు చాలానే ఉన్నాయి. జటాయు ఫైటే ఇంత భారీగా ఉంటే.. ఇక రాముడు-రావణుడు మధ్య పోరు ఇంకెంత గొప్పగా ఉంటుందో అనే ఆసక్తికి తోడు చివర్లో హనుమంతుడి పాత్ర తాలూకు గ్లింప్స్ చూశాక ‘రామాయణం-2’ మీద ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఏర్పడతాయి. కొన్ని ప్రతికూలతను ఉన్నప్పటికీ బిగ్ స్క్రీన్లలో ఒకసారి చూడ్డానికి ఏమాత్రం ధోకా లేని సినిమానే ‘రామాయణం-1’.

నటీనటులు: ‘యానిమల్’లో అంత వయొలెంట్ క్యారెక్టర్ చేశాక రాముడి పాత్రలోకి ట్రాన్స్ ఫామ్ అయి మెప్పించడం తేలికైన విషయం కాదు. రణబీర్ కపూర్ ఈ పనిని విజయవంతంగా చేశాడు. తనెంత గొప్ప పెర్ఫామరో మరోసారి అతను రుజువు చేశాడు. ఎంతో పరిణతితో నటించిన రణబీర్.. రాముడి పాత్రకు అవసరమైన ప్రశాంత చిత్తాన్ని తన హావభావాలతో తీసుకువచ్చిన తీరు అమోఘం. సీత పాత్రలో సాయిపల్లవి జస్ట్ ఓకే అనిపించింది. ఆమె బాగానే పెర్ఫామ్ చేసినప్పటికీ.. సీత పాత్రకు అవసరమైన నిండుదనం మాత్రం తనలో కనిపించలేదు. రణబీర్-సాయిపల్లవి మధ్య కెమిస్ట్రీ కూడా సరిగా కుదరలేదు. రావణుడి పాత్రలో యశ్ అదరగొట్టేశాడు. సీతారాములను మించి ఈ పాత్ర హైలైట్ అయిందంటే యశ్ పెర్ఫామెన్స్ వల్లే. రావణుడి పాత్రలో ఉండే రాయల్టీని తన బాడీ లాంగ్వేజ్.. పెర్ఫామెన్స్ తో తీసుకొచ్చాడు యశ్. కొన్నిచోట్ల నటన కాస్త హద్దులు దాటినట్లు అనిపిస్తుంది కానీ.. ఓవరాల్ గా యశ్ సినిమాకు పెద్ద ఆకర్షణగా మారాడు. లక్ష్మణుడిగా రవి దూబె.. దశరథుడిగా అరుణ్ గోవిల్.. కైకేయిగా లారా దత్తా బాగా చేశారు. శూర్పణఖగా రకుల్ ప్రీత్ ఓకే. మండోదరి పాత్రలో కాజల్ నామమాత్రమే. వివేక్ ఒబెరాయ్ పర్వాలేదు.

సాంకేతిక వర్గం: టెక్నికల్ గా ‘రామాయణం’ అద్భుతమే. విజువల్ ఎఫెక్ట్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. యాక్షన్ ఘట్టాలన్నీ అద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రతి సన్నివేశంలో భారీతనం కనిపిస్తుంది. పంకజ్ కుమార్-మహేష్ లిమాయేల కెమెరా పనితనం గొప్పగా సాగింది. విజువల్స్ ఆద్యంతం ఆకట్టుకుంటాయి. హన్స్ జిమ్మర్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ గొప్పగా సాగింది. మనకు అలవాటైన సౌండ్స్ ఇందులో వినిపించవు. హాలీవుడ్ సినిమా చూస్తున్న ఫీలింగ్ కలిగించాడు తన స్కోర్ హన్స్ జిమ్మర్. ఏఆర్ రెహమాన్ పాటలు ఇంకా మెరుగ్గా ఉండాల్సింది. వినసొంపైన పాటలు లేకపోవడం మైనస్సే. ‘రామాయణం’ మీద ఇంత భారీ ఖర్చు పెట్టి అద్భుతమైన ఔట్ పుట్ తీసుకొచ్చిన నిర్మాత నమిత్ మల్హోత్రా అభినందనీయుడు. ఇదొక డబ్బింగ్ సినిమా అనిపించకుండా.. ఆకెళ్ళ శివప్రసాద్ సహజమైన తెలుగు అనువాద సంభాషణలతో ఆకట్టుకున్నారు. మాటలు బాగున్నాయి. దర్శకుడు నితీశ్ తివారి.. రామాయణ గాథను ఇప్పటి సాంకేతికతను సరిగ్గా ఉపయోగించుకుంటూ విజువల్ వండర్ గా తీర్చిదిద్దే ప్రయత్నాన్ని సిన్సియర్ గా చేశాడు. తన టేకింగ్ చాలా బాగుంది. కాకపోతే భావోద్వేగాలను పండించే విషయంలో మరింత కసరత్తు చేయాల్సింది. నరేషన్లో ఇంకొంత వేగం చూపించాల్సింది.

చివరగా: రామాయణం.. దృశ్యాలు అద్భుతం.. భావోద్వేగాలు పరిమితం

రేటింగ్ - 2.75/5



నేచురల్ అందంతో జెన్ Z ని కవ్విస్తున్న డెబ్యూ నటి

తడానీ కుటుంబం నుంచి టాలీవుడ్ లో అడుగుపెట్టిన యువరాణి రాషా తడానీకి ఇటీవల ఉత్తరాదితో పాటు దక్షిణాదినా ఫాలోయింగ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. అందాల కథానాయిక రవీనా టాండన్ నటవారసురాలిగా బరిలోకి దిగిన రాషా తడానీ తొలి నుంచి తన అందచందాలు, అద్భుతమైన ఎక్స్ ప్రెషన్స్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. -ఉయ్ అమ్మా- పాటలో రాషా హుషారైన స్టెప్పులకు, ఎనర్జీకి కూడా జనం పిచ్చెక్కిపోయారు. అదంతా అటుంచితే రెగ్యులర్ ఫోటోషూట్లలో రాషా తడానీ హద్దులు మీరకుండానే మత్తెక్కిస్తోంది. ఇన్ స్టాగ్రమ్ సహా సోషల్ మీడియాల్లో షేర్ చేసే ఫోటోషూట్లలో ఎంతో ట్రెడిసషనల్ లుక్ లో కనిపించినా కానీ గమ్మత్తయిన అందంతో మత్తులోకి దించేస్తోంది. రాషా తడానీ ఇన్ స్టా ఫీడ్ ఆధారంగా విశ్లేషిస్తే.. రకరకాల డిజైనర్ దుస్తుల్లో కనిపిస్తున్న ఈ బ్యూటీ అందచందాలు ఎలా కిక్కెక్కిస్తున్నాయో వర్ణించడానికి పదాలు చాలవు. ఒకప్పటి అందాల కథానాయిక రవీనా టాండన్ నటవారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రాషా, తొలి చిత్రం నుంచే తనదైన ముద్ర వేసింది. కేవలం తల్లి పోలికలు మాత్రమే కాకుండా.. నటనలోని ఎక్స్‌ప్రెషన్స్, హావభావాలు.. డాన్స్‌లో ఉండే ఎనర్జీతో యువత గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. గ్లామర్ విషయంలో రాషా తడానీ ఎంచుకుంటున్న శైలి చాలా ప్రత్యేకమైనది. సోషల్ మీడియా వేదికగా.. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసే ఫోటోషూట్లలో హద్దులు మీరకుండానే అపరిమితమైన మత్తును నింపుతోంది. అతిగా ఎక్స్‌పోజింగ్ చేయకుండా, ఎంతో షటిల్డ్‌గా కళ్లతోనే మాయ చేసే టాలెంట్ రాషా సొంతం. ఇన్‌స్టా ఫీడ్‌ను పరిశీలిస్తే, రాషా పోస్ట్ చేసే ప్రతి ఫోటోషూట్ డిజైనర్ దుస్తుల్లో ఒక రాయల్ గ్లామర్‌ను ఆవిష్కరిస్తుంది. క్లాసీగా కనిపిస్తూనే నెటిజన్లను కట్టిపడేసే మంత్రముగ్ధమైన అందం ఈ కుర్రభామ సొంతం. ట్రెడిషనల్ డిజైనర్ లెహంగాలు, చీరలు, ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్లలో రాషా కనిపించే తీరు చూపు తిప్పుకోనివ్వదు. సాంప్రదాయ దుస్తుల్లో కనిపించినా.. అందులో దాగి ఉన్న గమ్మత్తయిన రాయల్ లుక్ .. సహజసిద్ధమైన అందం చూసేవారిని మైమరిపిస్తుంది. ఎలాంటి ఆర్టిఫిషియల్ మేకప్ హంగులు లేకపోయినా.. తనదైన నేచురల్ స్మైల్, వింటేజ్ గ్లామర్.. తీక్షణమైన చూపులతోనే కిక్కెక్కించే ఐకానిక్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా తన నేచురల్ అందం జెన్ జీని విపరీతంగా కవ్విస్తోంది. అందుకే రాషా రెగ్యులర్ ఇన్‌స్టా రీల్స్, ఫోటోలు క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. ఇక రాషా తడానీ కెరీర్ జర్నీ విషయానికి వస్తే.. రామ్ చరణ్ -పెద్ది-లో నటిస్తుందని భావించినా ఛాన్స్ మిస్సయింది. అయినా ఘట్టమనేని యువహీరో సరసన తెలుగు తెరకు పరిచయమైంది. తొలి సినిమాతోనే ఈ భామకు ఫాలోయింగ్ ఏర్పడింది. అలాగే బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ ఆజాద్ ద్వారా చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. తన మొదటి సినిమాలతోనే ఈ యువనటి అందరి దృష్టిని ఆకర్షించింది. పరిణతి అనుభవంతో వస్తుంది గనుక.. ప్రస్తుతానికి ఆకట్టుకునే నటన, డాన్స్, గ్లామర్ అనే మూడు విభాగాల్లోనూ మంచి మార్కులు కొట్టేసి టాలీవుడ్,యు బాలీవుడ్ మేకర్స్‌కు బెస్ట్ ఆప్షన్‌గా మారింది. 2026 సంవత్సరంలో రాషా తడానీ కొన్ని భారీ ప్రాజెక్టులలో నటించేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. పలు క్రేజీ సౌత్ - నార్త్ ప్రాజెక్ట్‌లు చర్చల దశలో ఉన్నాయి. టాలెంట్‌కు తోడు అద్భుతమైన గ్లామర్ ప్రెజెన్స్ ఉన్న రాషా తడానీ మునుముందు ఏలబోయే టాప్ హీరోయిన్ల జాబితాలో నిలవడం ఖాయమేనని అభిమానులు భావిస్తున్నారు.



మళ్లీ వోగ్ కవర్‌పై కత్రినా.. ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్!

బాలీవుడ్ అందాల నటి కత్రినా కైఫ్ ఎనిమిదేళ్ల విరామం తర్వాత ప్రముఖ ‘వోగ్ ఇండియా’ మ్యాగజైన్ నవంబర్-డిసెంబర్ 2026 సంచిక కవర్ పేజీపై మెరిసిపోయారు. భర్త వికీ కౌశల్‌తో కలిసి విహాన్ అనే బాబుకు జన్మనిచ్చిన తర్వాత ఆమె ఇచ్చిన ఈ లేటెస్ట్ ఫొటోషూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. ప్రసవానంతరం మహిళల శరీరాకృతిపై సమాజం చూపే ఒత్తిడిని, ‘బౌన్స్ బ్యాక్’ సంస్కృతిని తిరస్కరిస్తూ కత్రినా ఇచ్చిన స్ట్రాంగ్ మెసేజ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. రాయల్ వింటేజ్ లుక్‌లో కత్రినా అల్టిమేట్ గ్లామర్: ఈ ప్రత్యేక ఫొటోషూట్ కోసం ప్రముఖ స్టైలిస్ట్ రియా కపూర్ కత్రినాను అత్యంత ఎలిగెంట్‌గా తీర్చిదిద్దారు. ప్రసిద్ధ డిజైనర్లు అబు జానీ సందీప్ ఖోస్లా డిజైన్ చేసిన ఐవరీ హెవీ లక్నోవి, చిక్కన్ కారీ అవుట్‌ఫిట్‌లో కత్రినా దేవకన్యలా మెరిసిపోయారు. దీనికి తోడు లేయర్డ్ ఆక్సిడైజ్డ్ సిల్వర్ జ్యువెలరీ, స్టేట్‌మెంట్ ఇయర్ రింగ్స్ మరియు పెద్ద రింగ్ జత చేయడంతో ఆమె లుక్ రాయల్ క్లాస్‌గా మారింది. ఇక నెటిజన్లు ఈ పిక్స్‌పై “హాట్ ఎలిగెన్స్”, “ఎఫర్ట్‌లెస్ బ్యూటీ” అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.‘బౌన్స్ బ్యాక్’ సంస్కృతిపై కత్రినా స్ట్రాంగ్ కౌంటర్: ప్రసవం తర్వాత మహిళలు వెంటనే పాత రూపానికి రావాలంటూ సమాజం తెచ్చే ఒత్తిడిపై కత్రినా ఘాటుగా స్పందించారు. “బౌన్స్ బ్యాక్ అవ్వాలా? ఎక్కడికి వెళ్లాలి? నా మనసులోని గాఢమైన కోరిక నెరవేరి నేను నా జీవితంలో ఒక అడుగు ముందుకు వేశాను.. అలాంటప్పుడు వెనక్కి ఎందుకు వెళ్తాను?” అని సూటిగా ప్రశ్నించారు. బాబు విహాన్ పుట్టిన క్షణాలు తమ జీవితంలో ఎంతో మధురమైనవని, తన శరీరానికి సరిపడే ఫిట్‌నెస్‌ను తన సొంత వేగంలో సాధిస్తానని ఆమె స్పష్టం చేశారు. శ్రీశాంత్ =మ్ఞ - స్నేహితుల రియల్ లైఫ్ డ్రామానే సినిమా! మహిళలపై పెరిగిన అందాల ఒత్తిడి: ఇటీవల విక్టోరియా సీక్రెట్ షోలలో లేదా సెలబ్రిటీల ప్రసవానంతర రూపాలపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలను కత్రినా తీవ్రంగా ఖండించారు. నాఒమి వోల్ఫ్ రాసిన ‘ది బ్యూటీ మిత్’ పుస్తకంలో చెప్పినట్లుగా, మహిళల సహజ మార్పులను తప్పుగా చిత్రీకరించడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక తన శరీరాన్ని గౌరవిస్తూ, ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా తన స్వంత శైలిలో ముందుకెళ్తానని కత్రినా చెప్పడం విశేషం. బిజినెస్ అండ్ మదర్‌హుడ్ బ్యాలెన్స్: ఒకవైపు నటన, మరోవైపు తన సొంత బ్యూటీ బ్రాండ్ ‘కే బ్యూటీ’ వ్యాపార బాధ్యతలను చూసుకుంటూనే, మరోవైపు తల్లిగా కొత్త ప్రయాణాన్ని సమర్థవంతంగా ఆస్వాదిస్తున్నట్లు కత్రినా పేర్కొన్నారు. ఇక తన పనికి, వ్యక్తిగత జీవితానికి మధ్య పర్ఫెక్ట్ బ్యాలెన్స్ వెతుక్కుంటూ సొంత నిబంధనలతో జీవించడమే తన జీవిత సూత్రమని వెల్లడించారు. ఇక మొత్తానికి చూస్తే, ఎనిమిదేళ్ల తర్వాత వోగ్ కవర్ పేజీపై మెరిసిన కత్రినా కైఫ్ కేవలం తన గ్లామర్‌తోనే కాకుండా, మదర్‌హుడ్ మరియు బాడీ పాజిటివిటీపై ఇచ్చిన మెసేజ్‌తో కోట్లాది మంది మహిళలకు స్ఫూర్తిగా నిలిచారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఆమె లేటెస్ట్ ఫోటోలు, నెటిజన్ల మనసులను అమితంగా దోచుకుంటున్నాయి.

Printed by M/s Sri Venkataramana Offset Printers Published by Syed Tajbaba on behalf of Syed Tajbaba,
Printed at Peddapalli and published at B-12 Ntpc Ramagundam,Editor SYED TAJBABA.